మా కలం.. మీ గళం..
RNI : APTEL/ 2017/74310
# మన గళం
దిన పత్రిక
పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ   ఎడిటర్ : నంద కిషోర్   సంపుటి : 08   సంచిక : 141   బుధవారం   12 - 11 - 2025   పేజీలు: 8   వెల: 4

## సీఎం చంద్రబాబును కలిసిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే



4లో..



# రాష్ట్ర అభివృద్ధికి కొత్త ఊపు

- 50 ఎంఎస్ఎంఈ పార్కులు, 38 పరిశ్రమలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు
- ఒక కుటుంబం - ఒక పారిశ్రామికవేత్త" కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా అమలు
- మునుపటి పాలనలో పరిశ్రమలు మూతపడ్డాయి, కానీ ఇప్పుడు పునరుజ్జీవనం జరుగుతోంది
- సీఎం చంద్రబాబు

మన గళం, అమరావతి : రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం తీసుకున్న విస్తృత కార్యక్రమాలు ఫలితాలిస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. పారిశ్రామిక వర్గాల్లో ప్రభుత్వం పట్ల విశ్వాసం పెరుగుతున్న నేపథ్యంలో, కొత్త పరిశ్రమల ఏర్పాటు, పెట్టుబడుల ప్రవాహం స్పష్టంగా కనిపిస్తోందని సీఎం తెలిపారు. "రాష్ట్రంలో పెట్టుబడుల పండుగ మొదలైంది. అన్ని ప్రాంతాల్లో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయి," అని పేర్కొన్నారు. ఎంఎస్ఎంఈ (సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు) రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా 50 ఎంఎస్ఎంఈ పార్కులు, 38 కొత్త పరిశ్రమలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసినట్లు తెలిపారు.




కనిగిరిలోని పెదఈర్లపాడు ఎంఎస్ఎంఈ పార్క్‌లో ప్రధాన కార్యక్రమం నిర్వహించామని ఆయన తెలిపారు. ప్రతి కుటుంబంలో కనీసం ఒక పారిశ్రామికవేత్తను తయారుచేయాలన్న లక్ష్యంతో "ఒక కుటుంబం - 2 లో..



## బీజాపూర్‌లో భీకర ఎన్‌కౌంటర్

- ఆరుగురు మావోయిస్టుల మృతి
- నలుగురు గాయపడినవారు అరెస్టు

మన గళం, బీజాపూర్ : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో మంగళవారం ఉదయం మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య ఉధృతమైన ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఇంద్రావతి నేషనల్ పార్క్ పరిసరాల్లో జరిగిన ఈ 2 లో..

## భూటాన్ రాజుతో ప్రధాని మోదీ భేటీ



- ఢిల్లీ దుర్ఘటనపై సానుభూతి వ్యక్తం చేసిన భూటాన్ రాజు
- ద్వైపాక్షిక సంబంధాలపై విస్తృత చర్చలు

మన గళం, న్యూఢిల్లీ : భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భూటాన్ పర్యటనలో భాగంగా థింపూలో భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నంగ్యెల్ వాంగ్‌చుక్‌ను కలిశారు. ఈ సందర్భంగా భూటాన్ రాజు 2 లో..



## ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'వల్లే పరిశ్రమల ఏర్పాటు
- రిలయన్స్ కన్స్యూమర్స్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ఏర్పాటుతో ఐదు వేల మందికి ఉపాధి
- పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్

మనగళం, ఓర్వకల్లు : పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్ పేర్కొన్నారు. మంగళవారం ఓర్వకల్లు మండలం బ్రాహ్మణపల్లి లో ఏర్పాటు చేస్తున్న రిలయన్స్ కన్స్యూమర్స్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ను సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పెదఈర్లపాడు నుండి వర్చువల్ విధానం ద్వారా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బ్రాహ్మణ పల్లి లో రిలయన్స్ కన్స్యూమర్స్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న పానీయాల ఉత్పత్తి యూనిట్ మెక్సికో తర్వాత రెండవ అతిపెద్ద యూనిట్‌గా నిలవనుందన్నారు. ఈ యూనిట్ ను రిలయన్స్ సంస్థ రూ.3 వేల కోట్ల పెట్టుబడితో నిర్మిస్తోందని, 5 నెలల్లో పనులు పూర్తి చేస్తున్నారన్నారు. ఈ సంస్థ స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఇక్కడే స్కిల్ సెంటర్ లు కూడా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుం టున్నారన్నారు. విద్యాశాఖ 2 లో..

## పరిశ్రమల స్థాపనకు ప్రాధాన్యం

- కర్నూలు విమానాశ్రయంలో ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్
- వ్యవసాయం, సహకారం, మార్కెటింగ్, పశు సంవర్ధక, డైరీ అభివృద్ధి, మత్స్య శాఖా మంత్రి అచ్చెన్నాయుడు

మనగళం, కర్నూలు సిటీ : పరిశ్రమల స్థాపనకు కూటమి సర్కార్ ప్రాధాన్యం ఇస్తుందని, తద్వారా యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని వ్యవసాయం, సహకారం, మార్కెటింగ్, పశు సంవర్ధక, డైరీ అభివృద్ధి, మత్స్య శాఖా మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా 50 ఎంఎస్ఎంఈ పార్కులకు కనిగిరి నుంచి సీఎం చంద్రబాబు నాయుడు వర్చువల్ గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో భాగంగా కర్నూలు ఎయిర్ పోర్ట్ లో ఏర్పాటు చేస్తున్న ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ కు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కర్నూలు



ఎయిర్‌పోర్ట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు, కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, ఆంధ్ర ప్రదేశ్ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రవీణ్ ఆదిత్య, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ తదితరులు 2 లో..



## ఢిల్లీ పేలుడు ఘటనపై పాక్ మీడియా ప్రధాన కవరేజ్

మన గళం, న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం సాయంత్రం జరిగిన భారీ పేలుడు దేశాన్ని కుదిపేసింది. చారిత్రాత్మక ఎర్రకోట సమీపంలోని సుభాష్ మార్గ్ మెట్రో స్టేషన్ వద్ద సాయంత్రం 7 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోగా, 17 మంది తీవ్రంగా గాయపడ్డారు. భారత మీడియా సంస్థలు ఈ ఘటనను విస్తృతంగా కవర్ 2 లో..

## 15న పాడేరులో "జనజాతి గౌరవ దివస్"

- భగవాన్ శ్రీ బిర్సా ముండా త్యాగాలు చిరస్మరణీయం
- ఆయన పోరాటాలను ప్రతిఒక్కరూ తెలుసుకోవాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్



మనగళం, ప్రత్యేక ప్రతినిధి : భారత స్వాతంత్ర్య సమరంలో గిరిజన సమాజాన్ని ఏకం చేసి, బ్రిటిష్ పాలకులపై అలుపెరగని పోరాటం చేసిన భగవాన్ శ్రీ బిర్సా ముండా సేవలు చిరస్మరణీయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కొనియాడారు. జనజాతీయుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఆయన జయంతిని ప్రతి సంవత్సరం నవంబర్ 15న "జనజాతి గౌరవ దివస్" గా దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. 2 లో..

## ఫేక్ ఆఫర్ లెటర్లతో జాగ్రత్త




మన గళం, హైదరాబాద్ : ఆన్‌లైన్‌లో ఫేక్ జాబ్ ఆఫర్ల పేరుతో జరుగుతున్న మోసాలపై తెలంగాణ పోలీస్ హెచ్చరిక జారీ చేసింది. ఇటీవల సోషల్ మీడి యాలో, మెసేజ్‌ల రూపంలో "మీరు ఎంపికయ్యారు", "ట్రైనింగ్ ఫీజు చెల్లించండి" అంటూ ప్రజలను మోసం చేసే ఘటనలు పెరుగుతున్నాయని పోలీసులు వెల్లడిం చారు. 2 లో..

## బీజాపూర్‌లో భీకర ఎన్‌కౌంటర్

ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందగా, నలుగురు గాయపడ్డారని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనను బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ ధ్రువీకరించారు. ఎన్‌కౌంటర్ ఉదయం పది గంటల సమయంలో ప్రారంభమై గంటల తరబడి కొనసాగిందని అధికారులు తెలిపారు. భద్రతా దళాలు నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ లో భాగంగా అడవుల్లో శోధన చేపట్టగా, అక్కడ దాక్కున్న మావోయిస్టులు ఆకస్మికంగా కాల్పులు ప్రారంభించినట్లు సమాచారం. ప్రతిగా డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, బీజాపూర్, దంతేవాడ దళాలు దీటుగా బదులిచ్చాయి. సెర్చ్ ఆపరేషన్ ముగిసిన అనంతరం భద్రతా బలగాలు సంఘటనా స్థలాన్ని పరిశీలించగా, ఆరుగురు మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. వారితో పాటు ఇన్సాస్ రైఫిల్స్, స్టెన్‌గన్, 303 రైఫిల్స్, పేలుడు పదార్థాలు, ఇతర యుద్ధ సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ పీ మాట్లాడుతూ, ఎన్‌కౌంటర్ ప్రాంతంలో అదనపు భద్రతా బలగాలను పంపినట్లు తెలిపారు. గాయపడ్డ నలుగురు నక్సల్స్‌ను అరెస్టు చేసి బీజాపూర్ జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్పీ యాదవ్ వెల్లడించారు. భవిష్యత్‌లో ఇలాంటి నక్సల్ దాడులను అరికట్టేందుకు బలగాలు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

## భూటాన్ రాజుతో ప్రధాని మోదీ భేటీ



ఢిల్లీలో జరిగిన దుర్ఘటనలో మృతుల పట్ల సానుభూతి తెలిపారు. మానవతా విలువలతో నిండిన భారత్–భూటాన్ స్నేహం ఎప్పటికీ ప్రత్యేకమని ఆయన అన్నారు. మోదీ, వాంగ్‌చుక్‌ల మధ్య జరిగిన సమావేశంలో రెండు దేశాల మధ్య కొనసాగుతున్న వివిధ రంగాల సహకారం గురించి విస్తృతంగా చర్చ జరిగింది. ఆర్థిక, విద్య, సాంకేతికత, మౌలిక సదుపాయాలు, సాంస్కృతిక మార్పిడి వంటి అంశాలపై ఇరువురు నాయకులు అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ సహకారం రెండు దేశాల ప్రజల ప్రగతికి దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. భారత్–భూటాన్ స్నేహ బంధం దశాబ్దాలుగా పరస్పర గౌరవం, నమ్మకంపై ఆధారపడి ఉందని మోదీ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఈ స్నేహం మరింత పటిష్ఠం కావాలని ఆయన ఆకాంక్షించారు. వాంగ్‌చుక్ కూడా ఇరుదేశాల సంబంధాలు పరస్పర మద్దతు, శాంతి, అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ సమావేశం ద్వారా ఇండో–భూటాన్ మైత్రి బంధం కొత్త దిశలో అడుగులు వేస్తోందని అధికారులు తెలిపారు. రెండు దేశాలు కలిసి పనిచేస్తే దక్షిణాసియా ప్రాంత స్థిరత్వం, అభివృద్ధి మరింత వేగవంతమవుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## ఢిల్లీ పేలుడు ఘటనపై పాక్ మీడియా ప్రధాన కవరేజ్

చేసి ఫ్రంట్ పేజీల్లో ప్రధానంగా ప్రచురించాయి. ఈ ఘటనకు అంతర్జాతీయ ప్రతిస్పందన కూడా లభించింది. ముఖ్యంగా పాకిస్థాన్ మీడియా సంస్థలు ఢిల్లీ పేలుడు ఘటనను తమ పత్రికల ఫ్రంట్ పేజీల్లో ప్రచురించాయి. డాన్, జియో న్యూస్, ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్, ద న్యూస్ ఇంటర్నేషనల్, పాకిస్థాన్ టుడే వంటి ప్రముఖ పత్రికలు, టెలివిజన్ ఛానల్స్ తమ వెబ్‌సైట్లలో ఈ ఘటనను ప్రధాన కథనంగా ఉంచాయి. పాక్ మీడియా కథనాల ప్రకారం, ఎర్రకోట సమీపంలోని కారులో అనుమానాస్పద పేలుడు సంభవించిందని పేర్కొంది. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హోంమంత్రి అమిత్‌షా, ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారని కూడా వివరించింది. ఉగ్రవాద నిరోధక చట్టం కింద ఈ కేసులో దర్యాప్తు జరుగుతోందని ఢిల్లీ పోలీసులను ఉదహరిస్తూ రాసుకొచ్చింది. భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా హైఅలర్ట్ ప్రకటించినట్లు పాక్ మీడియా తెలిపింది. అంతర్జాతీయ స్థాయిలో ఈ ఘటనపై చర్చ నడుస్తుండగా, పేలుడు వెనుక ఉగ్రవాద కుట్ర ఉన్నదనే అనుమానాలపై దర్యాప్తు సంస్థలు దృష్టి సారించాయి. ఢిల్లీ పోలీసు, సంయుక్తంగా విచారణ కొనసాగిస్తున్నట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి.

## ఫేక్ ఆఫర్ లెటర్లతో జాగ్రత్త

తెలియని నంబర్ల నుంచి వచ్చే జాబ్ ఆఫర్‌లు, రిక్రూట్‌మెంట్ కాల్స్, ఈమెయిల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. “జాబ్ కోసం ఎవరికి డబ్బులు ఇవ్వొద్దు, తెలియని లింకులు క్లిక్ చేయొద్దు” అని పోలీస్ శాఖ స్పష్టంగా పేర్కొంది. నిజమైన కంపెనీలు ఎప్పుడూ డబ్బులు అడగవని, ఫీజులు చెల్లించమని కోరవని పోలీసులు గుర్తుచేశారు. పోలీసులు సోషల్ మీడియాలో షేర్ చేసిన పోస్టర్‌లో, ఫేక్ ఆఫర్ లెటర్ మోసాలను గుర్తించేందుకు సూచనలు ఇచ్చారు. నిజమైన కంపెనీల అధికారిక వెబ్‌సైట్ల ద్వారా మాత్రమే సమాచారం పొందాలని, అనుమానాస్పదమైన జాబ్ ఆఫర్‌లు వస్తే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 ఫిర్యాదు చేయాలని సూచించారు. తెలంగాణ పోలీస్ ప్రజలకు పిలుపునిస్తూ.. “ఉద్యోగం ఆశతో మోసపోవద్దు. ఆఫర్ నిజమా కాదా అని చెక్ చేయడం మీ భద్రతకు మొదటి అడుగు” అని పేర్కొంది.

# రాష్ట్ర అభివృద్ధికి కొత్త ఊపు



ఒక పారిశ్రామికవేత్త” కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా అమలులో ఉందని వివరించారు. చంద్రబాబు మాట్లాడుతూ, “గత పాలకుల హయాంలో పరిశ్రమలు మూతపడ్డాయి. పారిశ్రామిక వేత్తలు నిరాశ చెంది రాష్ట్రం విడిచి వెళ్లిపోయారు. కానీ ఇప్పుడు మేము దిశ మార్చాం. ఎవరికైనా మంచి ఆలోచన, ఉత్సాహం ఉంటే ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుంది. అవసరమైన మౌలిక వసతులు, విద్యుత్, నీరు, అనుమతులు, ప్రోత్సాహకాలు – అన్నీ అందిస్తాం,” అని స్పష్టం చేశారు. ఆయన పేర్కొన్నట్లు, ప్రస్తుత పాలనలో ఎంఎస్‌ఎంఈ రంగం మాత్రమే కాదు, పెద్ద పరిశ్రమలు కూడా తిరిగి ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నాయి. “మా లక్ష్యం కేవలం ఉద్యోగాలు ఇవ్వడం కాదు, యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం. యువత ఆత్మవిశ్వాసంతో ముందుకు వస్తే రాష్ట్రం సంపన్నంగా మారుతుంది. ఇన్నోవేషన్, టెక్నాలజీ, సహకారం ఇవే అభివృద్ధికి మూలాధారాలు,” అని పేర్కొన్నారు. ఆయన హ్యాష్‌ట్యాగ్‌తో చేసిన ట్వీట్‌లో, “రాష్ట్రానికి పెట్టుబడులు రావడం యాదృచ్ఛికం కాదు. అది విశ్వాసానికి ప్రతిఫలం,” అని తెలిపారు. చంద్రబాబు వ్యాఖ్యలతో పాటు పారిశ్రామికవేత్తలు కూడా స్పందించారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న విధానాలు స్పష్టంగా, ప్రగతిశీలంగా ఉన్నాయని వారు అభిప్రాయపడ్డారు. పారిశ్రామిక మౌలిక వసతుల విస్తరణ, అనుమతుల సులభతరం, కొత్త పెట్టుబడుల కోసం అందిస్తున్న ప్రోత్సాహాలు రాష్ట్రాన్ని మరోసారి దేశంలో ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా నిలబెడతాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే జిల్లావారీగా ఎంఎస్‌ఎంఈ క్లస్టర్‌లు, టూల్ రూమ్ సెంటర్లు, ఇండస్ట్రియల్ ట్రైనింగ్ హబ్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. యువతను స్వయం ఉపాధి వైపు ప్రోత్సహించేందుకు “యూత్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్” పథకం కూడా త్వరలో ప్రారంభం కానుంది. “మేము మాట ఇచ్చాం, నమ్మకం నింపాం, ఇప్పుడు ఫలితాలు కనిపిస్తున్నాయి,” అని సీఎం నారా చంద్రబాబు నాయుడు గర్వంగా వ్యాఖ్యానించారు.

# పరిశ్రమల స్థాపనకు ప్రాధాన్యం

పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణం, పాలసీలను అమలుచేయడం వల్ల పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నారని తెలిపారు. కర్నూలు ఎయిర్పోర్ట్ లో మెల్ స్టార్ ఏవియేషన్స్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ఎయిర్పోర్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ సహకారంతో ఏర్పాటు కానున్న ఈ సంస్థ ద్వారా వాణిజ్య, ప్రైవేట్ పైలట్ లకు శిక్షణ ఇచ్చే ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ డీజీసీఏ ఆమోదిత కోర్సులు.. కమర్షియల్ పైలట్ లైసెన్స్ ప్రైవేట్ పైలట్ లైసెన్స్, మల్టీ ఇంజన్ రేటింగ్, ఇన్స్ట్రుమెంట్ రేటింగ్ తదితర కోర్సుల్లో శిక్షణ ఇవ్వనుందన్నారు. మొదటి దశలో రెండు ఎకరాల్లో రూ.100 కోట్లతో ఈ సంస్థ ఏర్పాటవుతోందని, ఈ సంస్థ ద్వారా విమానయాన రంగంలో నైపుణ్య అభివృద్ధికి దోహద పడటమే కాకుండా, రాష్ట్రం పైలట్ శిక్షణలో ప్రముఖ కేంద్రంగా తయారు కానుందని మంత్రి తెలిపారు. ఈ సంస్థ ద్వారా ప్రత్యక్షంగా మొదటి దశ లో వంద మందికి ప్రత్యక్షంగా, 250 పరోక్షంగా ఉపాధి లభించనుందని, రెండవ దశలో మరింత విస్తరించేందుకు ప్రణాళికలు ఉన్నట్లు మంత్రి తెలిపారు. వచ్చే ఏడాది జూలై నాటికి నిర్మాణాలు పూర్తి చేసి వంద మందికి శిక్షణ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి శర వేగంగా సాగుతోందని తెలిపారు. ఓర్వకల్లు పారిశ్రామిక హక్కు ద్వారా అనేక పరిశ్రమలు, డ్రోన్ సిటీ లాంటి ప్రాజెక్టులు రావడం వల్ల యువతకు విరివిగా ఉపాధి లభిస్తుందని తెలిపారు. కర్నూలు ఎయిర్పోర్ట్ లో ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేయడం వల్ల విదేశాలకు పైలట్ ట్రైనింగ్ వెళ్ళే అవసరం తగ్గుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తోందని ఎంపీ తెలిపారు. ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు వల్ల రాష్ట్రంలో విమానయాన రంగ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని ఆంధ్ర ప్రదేశ్ ఎయిర్పోర్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రవీణ్ ఆదిత్య పేర్కొన్నారు. కార్యక్రమంలో మెల్ స్టార్ ఏవియేషన్స్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డైరెక్టర్ కశ్యప్, సెట్కూరు సీఈఓ డా.వేణు గోపాల్, కర్నూలు ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యా సాగర్, డీఐఓ ప్రవీణ్ రెడ్డి, డీఈ అమృత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం

మంత్రి నారా లోకేష్ ప్రతి నియోజకవర్గంలో డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ లో ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలలను కంబైన్డ్ చేసి స్కిల్ సెంటర్లను అభివృద్ధి చేయాలనే ఆలోచనలో ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'స్పీడ్ అప్ డూయింగ్ బిజినెస్' విధానాల కారణంగానే ఇక్కడికి అనేక పరిశ్రమలు వస్తున్నాయని మంత్రి తెలిపారు. అదే విధంగా ఎయిర్పోర్టులో కూడా ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ కి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. పైలెట్స్ చాలా తక్కువగా ఉన్నారని, అందువల్లే ఎయిర్పోర్ట్ లో ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. అదే విధంగా సిగాచి కెమికల్స్ కూడా రావడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు లాంగ్ టర్మ్ గా ఆలోచించి ఓర్వకల్లులో రెడ్ జోన్ కింద క్రియేట్ చేయడం జరిగిందని, రెడ్ జోన్ క్రియేట్ చేస్తే కెమికల్ ప్లాంట్స్ ఇండస్ట్రీస్ వచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. రానున్న రోజులలో ఎక్కువ కెమికల్ ప్లాంట్స్ వచ్చే అవకాశం ఉందన్నారు. ఓర్వకల్లు లో 23 వేల కోట్ల రూపాయలతో సెమి కండక్టర్ పరిశ్రమకు కూడా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అదేవిధంగ రూ. 7 వేల కోట్ల రూపాయల విలువగల అగస్త్య సోలార్ పనులు జరుగుతున్నాయన్నారు. చిరస్థాయిగా ఇదే ప్రభుత్వం కొనసాగినట్లయితే ఇంకా ఎన్నో పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. దుబాయ్, సింగపూర్ లాంటి దేశాలు స్థిరమైన ప్రభుత్వం ఉన్నందుకే బాగా ఎదగాయన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి ఒకవైపు సంక్షేమ మరోవైపు రెండింటిని బ్యాలెన్స్ చేస్తున్న ఏకైక నాయకుడు నారా చంద్రబాబునాయుడు అని మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో 6 ప్రాజెక్ట్ లు, 3 ఎమ్ఎస్ఎమ్ఈ పార్క్ లు ముఖ్యమంత్రి సమక్షంలో శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. బ్రాహ్మణపల్లి లో ఏర్పాటు చేస్తున్న రిలయన్స్ కన్స్యూమర్స్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ఎమ్ఎస్ఎమ్ఈ పార్క్ కొరకు 36.56 ఎకరాలు ఇవ్వడం జరిగిందన్నారు. రిలయన్స్ కన్స్యూమర్స్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ వారు పానీయాల ఉత్పత్తి యూనిట్ ఏర్పాటు చేయనున్నారని, మెక్సికో తర్వాత రెండవ అతిపెద్ద యూనిట్ అని కలెక్టర్ తెలిపారు. ప్రత్యక్షంగా పరోక్షంగా 5 వేల 200 మందికి ఈ కంపెనీ ద్వారా ఉపాధి లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ మన జిల్లాలో 2014 ఆగస్టు 15 వ తేదీన ఇండిపెండెన్స్ డే సందర్భంగా ముఖ్యమంత్రి ఓర్వకల్లు మండలాన్ని ఇండస్ట్రియల్ హబ్ గా తీర్చిదిద్దుతామని ఇచ్చిన మాట ప్రకారం ఓర్వకల్లు మండలాన్ని ఇండస్ట్రియల్ హబ్ గా చేసి ఎన్నో పరిశ్రమలు తీసుకొని రావడం జరిగిందన్నారు. ఆసియాలోనే అతిపెద్ద సోలార్ పార్క్ తీసుకొని వచ్చారని, అంతేకాకుండా ఎయిర్పోర్ట్, డిఆర్డిఓ, జై రాజ్ ఇస్పత్ స్టీల్ ప్లాంట్ లను తీసుకొని రావడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో ఎక్కడున్న పనులు అక్కడే ఆగిపోయాయి అన్నారు. 2024 లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒకవైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమం అమలు చేస్తున్నామని, అందులో భాగంగానే ఎన్నో పరిశ్రమలు ఇక్కడికి రావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఏపీఐఐసి జెడ్ ఎం మధుసూదన్ రెడ్డి, రిలయన్స్ కన్స్యూమర్స్ ప్రోడక్ట్ లిమిటెడ్ పబ్లిక్ అఫైర్స్ అండ్ కమ్యూనికేషన్ వైస్ ప్రెసిడెంట్ అర్పన్ బసు, రిలయన్స్ కన్స్యూమర్స్ ప్రోడక్ట్ లిమిటెడ్ ఇంజనీరింగ్ అండ్ ప్రాజెక్ట్ వైస్ ప్రెసిడెంట్ కిషన్, పారిశ్రామిక వేత్త సుబ్బారెడ్డి, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# 15న పాడేరులో “జనజాతి గౌరవ దివస్”

భగవాన్ శ్రీ బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకుని ముందస్తుగా పాడేరులో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలకు భగవాన్ శ్రీ బిర్సా ముండా ప్రాముఖ్యతను తెలియజేయడం కోసం ఈ నెల15వ తేదీన అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో “జనజాతి గౌరవ దివస్” నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పాడేరు పట్టణంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తామన్నారు. ఆయన త్యాగాలను ప్రతిఒక్కరికీ తెలిసేలా జనజాతి గౌరవ దివస్ ను ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ సభ కు వివిధ గిరిజన జాతుల ప్రతినిధులు, అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# మౌలానా సేవలు చిరస్మరణీయం

– నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : భారతదేశపు తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాభివృద్ధికి చిరస్మరణీయ సేవలు అందించారని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ కొనియాడారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఆజాద్ జన్మదినం నవంబర్ 11న పురస్కరించుకుని మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవాలను నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. తొలి విద్యాశాఖ మంత్రిగా 11 ఏళ్లు కొనసాగిన ఆయన విద్యారంగంలో విప్లవాత్మక మార్పుల తెచ్చారన్నారు. తద్వారా ఎంతోమంది విద్యార్థుల ఉన్నత విద్యను చదువుకుని జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదిగారన్నారు. ఆయన స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి, మైనార్టీల సంక్షేమాన్ని ఎంతో కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి క్రిష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివప్రసాద్, డిసిపి వెంకటరమణ, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, సూపరింటెండెంట్ రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి మార్గం సేవామార్గం కావాలి

– కర్నూలు ప్రగతి సమితి అధినేత ఎం.శ్రీహర్ష
– దీక్ష స్వీకరించిన స్వాములకు అన్నదానం





మనగళం, కర్నూలు సిటీ : భక్తి అనేది కేవలం పూజలోనే కాదు, సేవలో కూడా ప్రతిఫలించాలని, భక్తి మనసును పవిత్రం చేస్తుంది, సేవ సమాజాన్ని బలపరుస్తుందని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.శ్రీహర్ష అన్నారు. మంగళవారం బళ్లారి చౌరస్తాలోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో దీక్ష స్వీకరించిన ఆంజనేయ, అయ్యప్ప, శివ స్వాములకు కర్నూలు ప్రగతి సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీహర్ష మాట్లాడుతూ.. భక్తి మార్గం సేవామార్గంగా మారినప్పుడే నిజమైన ఆధ్యాత్మికత సాధ్యమవుతుందని, అన్నదానం ఆత్మసంతృప్తి కలిగించే పుణ్యకార్యం అని, సేవలోనే నిజమైన భక్తి ప్రతిఫలిస్తుందని పేర్కొన్నారు. ముందుగా ఆలయంలో శ్రీహర్ష ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనను ఈవో దినేష్ సత్కరించారు. కార్యక్రమంలో గోశాల కమిటీ మాజీ సభ్యులు శ్రీకాంత్, మాజీ ఎంపిటిసి రఘునందన్ రెడ్డి, కేపియస్ సభ్యులు శ్రీరాములు, మోహన్, శ్రీనివాసులు, రామాంజనేయులు, ప్రేమ్, భార్గవ్, వెంకట్, సునీల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మైనారిటీ దినోత్సవం



మనగళం, కర్నూలు సిటీ : ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మైనార్టీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి ఆవాజ్ కమిటీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ రిటైర్డ్ చరిత్ర అధ్యాపకులు మన్సూర్ రెహమాన్, ఆవాజ్ నగర అధ్యక్షులు పి ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడారు. మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ విప్లవాత్మక మార్పులు తీసుకొని వచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో ఆవాజ్ నగర ఉపాధ్యక్షులు షేక్ అబ్దుల్ నయీం, పాత బస్తీ సీనియర్ నాయకులు డీ పార్వతయ్య, మహబూబ్ బాషా,షేక్ ఖ్షావలి ,షేక్ నూర్ వలి ,ఆవాజ్ ట్రెజరరీ ఇలియాస్, ఆవాజ్ నగర నాయకులు చాంద్ భాషా, అబ్దుల్ సత్తార్, జుబేర్, యూనిస్ , హర్షద్,అవేజ్ భాష ,బాషాభాయ్ తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోండి

మనగళం, కర్నూలు సిటీ : ప్రైవేట్ సంస్థలు నిర్వహించే జాబ్ మేళాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారిణి శ్రీమతి పి. దీప్తి సూచించారు. కర్నూలు జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో రిలయన్స్ కన్జ్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు మ్యానుప్యాక్చురింగ్ ఆపరేటర్ ఉద్యోగాల నియామకానికి ఈ నెల 6,7 తేదీల్లో ఇంటర్వ్యూ నిర్వహించారన్నారు. మొత్తం 269 మంది నిరుద్యోగులు జాబ్ మేళాలకు హాజరవ్వగా 96 మంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని జిల్లా ఉపాధి అధికారిణి పి. దీప్తి తెలిపారు.

# సంక్షేమ బోర్డును పునర్ ప్రారంభించాలి

– 20న కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా




మనగళం, కర్నూలు సిటీ : భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పునర్ ప్రారంభించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పీఎస్ రాధాకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహులు, జిల్లా నాయకులు రాముడు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈ నెల 20వ తేదీన కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న భారీ ధర్నాలో కార్మికులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక కర్షక భవన్ నందు మంగళవారం జిల్లా నాయకులుఎస్ కాజా భాష అధ్యక్షత నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులకు గత వైసీపీ ప్రభుత్వం సంక్షేమ బోర్డును నిలుపుదల చేసి తీరని అన్యాయం చేసిందని, తాము అధికారంలోకి బోర్డును పునర్ ప్రారంభిస్తామని చెప్పిన కూటమి పెద్దలు విస్మరించారని ధ్వజమెత్తారు. ఈ సమస్యపై పోరాటాలు చేస్తున్న కూటమి ప్రభుత్వం కార్మికుల గురించి పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. సంక్షేమ బోర్డు ఉన్నప్పుడు భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా ఐదు లక్షలు, సాధారణ మరణానికి రెండు లక్షలు, గర్భిణీ స్త్రీలకు ప్రసూతి వసతి కింద 20,000 /–కార్మికుని కూతురు పెళ్లికి, 20,000/– కార్మికుల పిల్లలకు స్కాలర్ షిప్ లు సంక్షేమ బోర్డు ద్వారా అమలు జరిగేవని, గత వైసీపీ సర్కార్ 1214 మెమోను విడుదల చేసి దుర్మార్గంగా పథకాలను ఆపివేసిందని విమర్శించారు. సంక్షేమబోర్డునుపునర్ప్రారంభించాలని, సంక్షేమ పథకాలు అన్నీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా నాయకులు సుధాకరప్ప, నాగరాజు, లక్ష్మణ్, జానకిరామ్, మూసా ఖాన్, చాంద్ బాషా, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

# మౌలానా అబుల్ కలాం సేవలు మరువలేనివి

– మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు



మనగళం, కర్నూలు సిటీ : మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు ఎం సుధాకర్ బాబు అభిప్రాయపడ్డారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తల సమావేశంలో సుధాకర్ బాబు మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారని, 1940 సంవత్సరంలో జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా విధులు నిర్వర్తించారని, ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని అరెస్టయ్యారని గుర్తు చేశారు. , ఖిలాఫత్, సహాయ నిరాకరణ, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని పది సంవత్సరాలు జైలు జీవితం గడిపారన్నారు. భారత మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేశారని, విద్యార్థుల సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి విద్యాభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో పత్తికొండ నియోజకవర్గ కోఆర్డినేటర్ బి క్రాంతి నాయుడు, రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్సీ బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎ సూర్యప్రకాశ్ రెడ్డి, డీసీసీ మాజీ ఉపాధ్యక్షులు కె వెంకట రెడ్డి, మాజీ కార్యదర్శి బి సుబ్రహ్మణ్యం, ఎస్సీ సెల్ సిటీ అధ్యక్షులు డబ్ల్యు సత్యరాజు, మైనార్టీ సెల్ సిటీ అధ్యక్షులు అబ్దుల్ హై, కాంగ్రెస్ నాయకులు షేక్ మాలిక్ భాష, వసీ బాషా, రంగస్వామి మొదలగు వారు పాల్గొన్నారు.

# ఇంటింటి చెత్త సేకరణ సరిగా నిర్వహించాలి

## సానిటేషన్ సిబ్బందిని ఆదేశించిన ఎంపీడీవో ఏ.సి. రాముడు










మన గళం కోడుమూరు : కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణం నందు ఇంటింటి చెత్త సేకరణ సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో ఏ.సి. రాముడు సానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం కోడుమూరు మండలం కోడుమూరు గ్రామపంచాయతీ దాసరి వీధి లో ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమము పై అవగాహన కల్పిస్తూ ఐవిఆర్ఎస్ కాల్స్ ప్రజలు ఏ విధంగా సమాధానం ఇవ్వాలి అనేటువంటి అంశం మీద పర్యవేక్షణ చేసి అవగాహన కల్పించారు. ప్రతిరోజు ప్రతి ఒక్క గ్రీన్ అంబాసిడర్ శానిటేషన్ సిబ్బంది కచ్చితంగా ఇంటింటికి తిరిగి చెత్త సేకరణ చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తూ పారిశుద్ధ కార్యక్రమం నిర్వహణను సక్రమంగా చేపట్టవలసిందిగా సచివాలయం సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శులకు, శానిటరీ మేస్త్రి, శానిటరీ ఇన్స్పెక్టర్ అందరిని ఆదేశించారు.

# దొరపల్లి గ్రామ విద్యార్థిని కర్నూల్ లో అదృశ్యం



మన గళండోన్ మండలం లోని దొరపల్లి గ్రామానికి చెందిన బోయిన లక్ష్మీ ప్రసన్న 19 అక్టోబర్ 30 నుంచి కనిపించడం లేదు కర్నూల్లో ఇంటర్మీడియట్ చదువుతుందని తండ్రి రంగస్వామి మీడియాకు తెలిపారు. దీనిపై తండ్రి రంగస్వామి కుటుంబ సభ్యులు బంధువులతో కలిసి కర్నూల్ లోని 3 టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఆచూకీ తెలిసినవారు 8074882949కు సమాచారం ఇవ్వాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# విద్యార్థి బస్సు ఏర్పాటు చేయాలి



మనగళం, పాములపాడు : పాములపాడులో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థుల సౌకర్యార్థం విద్యార్థి బస్సును ఏర్పాటు చేయాలని మంగళవారం ఆత్మకూర్ డిపో మేనేజర్ వినయ్ కుమార్ కు బహుజన స్టూడెంట్ అసోసియేషన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పాలుట్ల రమణ, జిల్లా అధ్యక్షుడు పెద్ద స్వామి మాట్లాడుతూ ఏపీ మోడల్ స్కూల్లో 650 మంది విద్యార్థులు చదువుకుంటున్నారన్నారు. ఇంతవరకు విద్యార్థి బస్సును ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని గ్రామాల నుంచి వందలది మంది విద్యార్థులు వస్తున్నారని, విద్యార్థి బస్సు లేనందున ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్పందించిన డిపో మేనేజర్ విద్యార్థి బస్సును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు.

## అస్వస్థతకు గురైన పిల్లలను పరామర్శించిన ఎమ్మెల్యే



ఆదోని /నవంబర్ 11/ మనగలం : ఆదోని నియోజకవర్గం పరిధిలోని నాగలాపురం గ్రామంలో అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను ఎమ్మెల్యే పార్థసారథి మంగళవారం ఉదయం పరామర్శించారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని ఆయన వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తల్లిదండ్రులకు భరోసా ఇస్తూ, వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని స్పష్టం చేశారు. అంగన్వాడీ కేంద్రాల పరిసర ప్రాంతాలతో పాటు, పాఠశాలల పరిసర ప్రాంతాలలో పరిశుభ్రతను పాటించాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను ఆదేశించారు.

## సీఎం చంద్రబాబును కలిసిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే



మనగళం, నంద్యాల : సీఎం చంద్రబాబు నాయుడిని నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల సమస్యలను ఆమె సీఎంకు వివరించారు. ఆళ్లగడ్డ శిల్పులు రూపొందించిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి ప్రతిమను ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే అందజేశారు. ఆళ్లగడ్డ శిల్పకారుల ప్రతిభ, నైపుణ్యాన్ని సీఎం అభినందించారు. అదేవిధంగా అహోబిలం నరసింహ స్వామి ఆలయాన్ని జాతీయ స్థాయిలో ప్రమోట్ చేయడానికి తీసుకుంటున్న చర్యలను సీఎం చంద్రబాబు నాయుడుకి అఖిలప్రియ వివరించారు.

## క్వార్టర్స్‌ను పరిశీలించిన కలెక్టర్ రాజకుమారి

మనగళం, సున్నిపెంట: సున్నిపెంట ప్రాంతంలో శ్రీశైలం దేవస్థానం సిబ్బందికి నిర్మించిన నివాస క్వార్టర్స్‌ను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్వార్టర్స్ భవన నిర్మాణ నాణ్యత, సౌకర్యాలు, భద్రతా ప్రమాణాలు, పరిసరాల శుభ్రత వంటి అంశాలను పరిశీలించారు. భక్తులకు నిరంతరం సేవలందించే దేవస్థాన సిబ్బందికి తగిన వసతి, సౌకర్యాలు కల్పించడం ప్రాధాన్యత అంశం అన్నారు. క్వార్టర్స్ నిర్మాణం నాణ్యంగా, సమయానికి పూర్తి కావడంతోపాటు విద్యుత్, నీటి సరఫరా, పారిశుధ్య సదుపాయాలు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శ్రీశైలం వంటి ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతంలో పనిచేసే సిబ్బందికి మెరుగైన వసతులు కల్పించడం ద్వారా వారు మరింత నిబద్ధతతో సేవలు అందించగలుగుతారన్నారు. నిర్మాణ ప్రగతి, వినియోగంలో ఉన్న భవనాల స్థితి, పునరుద్ధరణ అవసరాలపై ఇంజనీరింగ్ విభాగ అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు స్ఫూర్తిదాయకం

**– నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్**





మనగళం, నంద్యాల: భారత దేశ అభివృద్ధికి పునాది వేసిన మహనీయుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు స్ఫూర్తిదాయకం అని నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ అన్నారు. ఆయన జయంతిని మంగళవారం నంద్యాల పట్టణంలోని మునిసిపల్ ఇండోర్ స్టేడియంలో మైనారిటీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్య పోరాటంలో తమ ఆలోచనా దృఢత, విద్యా అభివృద్ధిపై నున్న దృష్టితో దేశానికి అజరామరమైన సేవలు అందించారన్నారు. ఆయన 'అల్ హిలాల్' అనే దినపత్రిక ద్వారా స్వాతంత్ర పోరాట స్ఫూర్తిని ప్రజల్లో నింపారని వివరించారు. ముఖ్యంగా యువతలో పోరాట స్ఫూర్తిని పెంపొందించి, దేశభక్తి భావనను రగిలించారని పేర్కొన్నారు. విద్య కేవలం వ్యక్తిగత ఎదుగుదలకే పరిమితం కాదని... అది సమాజ అభివృద్ధికి మార్గదర్శకం అవుతుందన్నారు. చదువుకున్న యువత సమాజం కోసం, దేశం కోసం పనిచేసినప్పుడే విద్య యొక్క అసలు ప్రయోజనం నెరవేరుతుందన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చుతూ ఉన్నత స్థానాలకు చేరుకోవడంతో పాటు దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జేసీ యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ముస్లిం మైనారిటీ డైరెక్టర్ ఖలీల్, మైనారిటీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బీ. శేషన్న, ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొని ప్రసంగించారు.

## డోన్ మల్లికార్జున అవినీతి పైవిచారణ నిర్వహించాలి.సిపిఐ

**– ఏ పార్టీ అధికార లో ఉంటే ఆ పార్టీలకు తొత్తుగా వ్యవహరిస్తు పొదుపు మహిళలకు అన్యాయం చేస్తున్న ఏపీఎంను సస్పెండ్ చేయాలి. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు డిమాండ్**




మన గళండోన్ మండలం రెగ్యులర్ ప్యాపీలి మండలం నికి ఇంచార్జి గా విధులు నిర్వహస్తు,డోన్,ప్యాపీలి, బేతంచెర్ల మండలాలకు ఏరియా కోర్డినేటర్ గా పనిచేస్తూ ఏ పార్టీ అధికారంలోఉంటే ఆపార్టీకి తొత్తుగా వ్యవహరిస్తూ అవినీతికి పాల్పడుతూ పొదుపు మహిళలనుఅన్యాయం చేస్తూ విధులు పోకుండా మండల సమాఖ్య లో కమ్యూనిటీ ఇన్వెస్ట్మెంట్ ఫండ్స్ నిధులు నెలకు50వేల రూపాయలు అదనపు ఖర్చులు గా దుర్వినియోగం పాల్పడుతున్నారని వీటిపై జిల్లా కలెక్టర్ గారు విచారణ నిర్వహించలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగ నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు పి. సుంకయ్య,డోన్ మండల కార్యదర్శి బి. నారాయణ, పట్టణ కార్యదర్శి మోట రాముడు, జిల్లా కార్యదర్శి దగ్గర.సూర్య ప్రతాప్ రంగ స్వామి డిమాండ్ చేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ప్యాపీలి మండలం మెట్టు పల్లి గ్రామంలో 11 లక్షలు స్వాహా,పైన విచారణ జరగాలి.సంబంధిత అధికారులపైన చర్యలు తీసుకోవాలి. రైతు సంఘాలకు డోన్ మండల సమాఖ్య నేషనల్ రూరల్ లైవ్లో హుడ్ మిషన్ ఢిల్లీ నుండి ఫండ్స్ వస్తున్నాయి వాటి పైన కూడా విచారణ నిర్వహించాలనిఅదేవిదంగా ప్యాపీలి, డోన్ మండలాలలో ఉల్లాస్ నిధులు స్వాహా పైన విచారణ జరగాలి,అంగనవాడి టీచర్స్, ల మొబైలైజేషన్ ఫీజు ఇవ్వాలి.పరీక్ష సమయం లో పెన్నులకు, పేపర్లకు వచ్చిన నిధులు స్వాహా పైన విచారణ జరగాలి.డోన్ మండలం లో %వీమీ% నిధులు 10 లక్షలు స్వాహా పైన విచారణ జరగాలి.సంబంధిత అధికారులపైన చర్యలు తీసుకోవాలి.డోన్ మండల సమాఖ్య నిధులలో నెలకు 50వేలు ఖర్చు లు రాస్తూ నిధులు స్వహ చేస్తున్నారు. విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.డోన్ మండల సమాఖ్యలో నిధుల స్వాహా పైన విచారణ జరగాలి.మల్లికార్జున డోన్ నియోజక వర్గం లో హార్టికల్చర్ గా పని చేసినప్పుడు. లకు వచ్చిన ఇన్సెంటివ్ దాదాపు 7 లక్షలు స్వాహా పైన విచారణ జరగాలి సంబంధిత అధికారులపైన చర్యలు తీసుకోవాలితీసుకోవాలి. లేని పక్షంలో ఆందోళన చేపడుతాం వారు హెచ్చరించారు

## ఘనంగా యూనియన్ బ్యాంకు 107 వ వార్షికోత్సవ సంబరాలు



మన గళం కోడుమూరు: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 107వ వార్షికోత్సవాన్ని కోడుమూరు యూనియన్ బ్యాంక్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ రమేష్ మాట్లాడుతూ దేశంలో ఘనమైన స్థానాన్ని సాధించేందుకు మార్కెట్ వాటా, లావాదాయక పెంపు కోసం ప్రత్యేక లక్ష్యాలతో ముందుకు వెళుతుంది అన్నారు. 1919లో ప్రారంభమైన ఈ ప్రభుత్వరంగ బ్యాంకు అన్నివైపులా విశ్వనీయత, వినూత్న, ప్రజాసేవలో ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ వేడుకలో సిబ్బంది, కస్టమర్ తో పాటు పాల్గొని విజయవంతం చేశారు ఈ సందర్భంగా బ్యాంకు అందిస్తున్న సేవలను సిబ్బంది, తమ కస్టమర్లకు తెలియజేశారు.

## కోడుమూరు నందు ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం




మన గళం కోడుమూరు : కోడుమూరు పట్టణంలోని సంత మార్కెట్లో గల ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో, మైనారిటీ దినోత్సవమును, ముస్లిం మైనారిటీల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా, మండల విద్యాధికారిని, వసంతలక్ష్మీబాయి హాజరయ్యారు. ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇంతియాజ్ బాషా, , క్రీసెంట్ స్కూల్ కరెస్పాండంట్ ఖాజా హుస్సేన్.చిన్నమస్జిద్ పేష్మామ్, అబ్దుల్ అజీమ్,జామియా మస్జిద్ పేష్మామ్ లు హాజరయ్యారు. కార్యక్రమానికి గ్రామభివృద్ధి కమిటీ అధ్యక్షులు డాక్టర్. షాకీర్, అధ్యక్షత వహించారు. ఈ సందర్బంగా, యం ఈ ఓ, వసంత లక్ష్మీబాయ్ మాట్లాడుతూ నాడు స్వాతంత్ర అనంతరం మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ బాధ్యతలు తీసుకొని ఆయన పరిధిలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొని వచ్చారని కొనియాడారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆయన సొంత పేరు మోహియుద్దిన్ అహ్మద్ అని అబుల్ కలాం అనేది ఆయన బిరుదు అని ఆజాద్ ఆయన కలం పేరు ఈయనను మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని పిలుస్తారు.మౌలానా అంటే అన్ని రకాల శాస్త్రాలలో మునిగి తేలిన పరి పూత దేహ అని అర్థం అని తెలియజేసారు ఈయన 1888లో ముస్లింల పవిత్ర స్థలము అయినటువంటి మక్కా నగరమునందు జన్మించారు . ఈయన అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ ,పర్షియన్, బెంగాలీ తో పాటు ఇతర భాషలలో ప్రావీణ్యం కలిగి ఉండేవారు అని తెలియజేశారు. దేశ స్వాతంత్ర పోరాటం కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ప్రజలను కులమత భేద భావం లేకుండా అందరినీ సమీకరించారు స్వాతంత్ర ఉద్యమంలో ఆయన కీలకపాత్ర పోషించారు ఉప్పు సత్యాగ్రహం ,క్విట్ ఇండియా విద్యారంగానికి సంబంధించి ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారికి భారతరత్న బిరుదులు ఇచ్చి సత్కరించిదని వారు కొనియాడారు .అటువంటి మహా నాయకుడు పుట్టినరోజు ను మన భారత ప్రభుత్వం జాతీయ విద్య దినోత్సవం పేరుతో ఘనంగా దేశవ్యాప్తంగా కూడా జరుగుతున్నాయని వారు వివరించారు ఉర్దూ బాషా ప్రాముఖ్యతను వివరిస్తూ.ముస్లిం తల్లి దండ్రులు తమపిల్లలను ప్రాథమిక విద్యాభ్యాసం ఉర్దూ లో చదివించి ఉర్దూ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలనీ అన్నారు. ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షులు ఇంతియాజ్ బాషా, మాట్లాడుతూ, ముస్లిం మత పెద్దలుగా ఉర్దూ పాఠశాలల అభివృద్ధికి కృషిచేస్తామని అన్నారు. అలాగే స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్రలను ఈ తరం విద్యార్థులకు ఉపాధ్యాయులు తెలియ జేయాల్సిన అవసరం ఉందన్నారు. మౌలానా అబుల్ కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం కోడుమూరు పట్టణం లో ఉర్దూ హైస్కూల్ అభివృద్ధి కి డాక్టర్ షాకీర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో మతపెద్దలు అస్లాంభాష, ఉర్దూ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మహబూబ్బి, ఉపాధ్యాయునీలు, ఉర్దూ హైస్కూల్ ఉపాధ్యాయులు, ముస్లిం మైనారిటీ నాయకులు మున్నా, ముత వల్లులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్‌టెల్ యూజర్లకు షాక్..

న్యూఢిల్లీ,నవంబర్11 ,మన గళం : దేశంలోని దిగ్గజ టెలికాం సంస్థల్లో ఒకటైన ఎయిర్‌టెల్ తమ ప్రీపెయిడ్ సిమ్ యూజర్లకు ఊహించని ఝలక్ ఇచ్చింది. జియో తర్వాత అత్యధికంగా కస్టమర్లను కలిగి ఉన్న ఈ ప్రైవేట్ టెలికాం సంస్థ ఎంట్రీ లెవెల్‌లో అత్యంత చౌకగా లభించే రీఛార్జ్ ప్లాన్ నిలిపివేసింది. దీంతో ఎయిర్‌టెల్ ప్రీపెయిడ్ సిమ్ కార్డ్ యూజర్లు ఇకపై అత్యధికంగా చెల్లించాల్సి వస్తుంది. రూ.189తో కొద్ది నెలల క్రితమే అందుబాటులోకి తెచ్చిన ఈ ఎంట్రీ లెవెల్ అన్‌లిమిటెడ్ కాల్స్ అందించే ప్లాన్ ఎయిర్‌టెల్ అధికారిక వెబ్‌సైట్లో కనిపించడం లేదు. మరి ఆ వివరాలు తెలుసుకుందాం.ఈ ఏడాది 2025, జూలైలోనే రూ.189 ఎంట్రీ లెవెల్ ప్రీపెయిడ్ ప్లాన్‌ను ఎయిర్‌టెల్ తీసుకొచ్చింది. ఇది ట్రూలీ అన్‌లిమిటెడ్ ప్లాన్. అయితే ఎయిర్‌టెల్ అధికారిక వెబ్‌సైట్లో ఈ రూ.189 ట్రూలీ అన్‌లిమిటెడ్ ప్లాన్ కనిపించడం లేదు. ప్రధానంగా వాయిస్ సర్వీసుల కోసం ఎక్కువగా ఉపయోగించే వారు, తక్కువ డేటా వినియోగించే వారికి ఈ ప్లాన్ ఉపయోగకరంగా ఉండేది. రూ.189 రీఛార్జ్ ప్లాన్ ద్వారా 21 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. అన్‌లిమిటెడ్ కాల్స్, 1జీబీ డేటా, 300 ఎస్ఎంఎస్‌లు లభిస్తాయి. అయితే, ఈప్లాన్ ఇక లేదు.అలాంటి ఎంట్రీ లెవెల్ ప్లాన్ కావాలనుకునే వారు ఇకపై రూ.199తో రీఛార్జ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ రూ.199 ప్లాన్‌తో 29 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. ఇక ఈ ప్లాన్ ద్వారా అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, 2జీబీ డేటాతో పాటుగా రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు వస్తాయి. దీని తర్వాత కాస్త డేటా ఎక్కువ లభించే చౌక ప్లాన్‌గా రూ.219 ప్లాన్ ఉంది.మరోవైపు.. ప్రజలు ఎక్కువ డేటా ఉపయోగించుకునేందుకు మొబైల్ నెట్‌వర్క్ కంపెనీలు చౌక ప్లాన్లను తొలగిస్తున్నాయని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. దీంతో వినియోగదారులు తరుచు ఆన్‌లైన్‌లో యాక్టివ్‌గా ఉండేందుకు వీలుపడుతుందని భావిస్తున్నారు. ప్రస్తుతం అందిస్తోన్న ఫ్రీ అన్‌లిమిటెడ్ 5జీ డేటాను సైతం పరిమితం చేయాలని టెలికాం కంపెనీలు ఆలోచిస్తున్నట్లు చెబుతున్నారు. అదే జరిగినట్లయితే యూజర్లు మునుపటి మాదిరిగా ఇంటర్నెట్ వినియోగించడం కుదరదు. ఖరీదైన డేటా ప్లాన్ కొనుగోలు చేయాల్సి రావచ్చు.

బుధవారం
12 - 11 - 2025

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

## ఉగ్రం చొరబడింది... భద్రత చీలిపోయింది!

### ఉగ్రవాదం మళ్లీ తలెత్తింది...

**– భద్రతా వ్యవస్థలు నిద్రపోయాయా?**

దేశ రాజధాని ఢిల్లీలో ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు కేవలం ఒక ఘటన కాదు, భద్రతా వ్యవస్థలపై మోపిన ముక్కుసూటి ప్రశ్న. దేశాన్ని కదిలించిన ఈ ఘటనలో దాదాపు పదిమంది నిరపరాధులు ప్రాణాలు కోల్పోయారు. ప్రపంచం కళ్లల్లో భారత రాజధాని అనే ప్రతిష్టకు ఇది బీటలు వేసే దెబ్బ. అతి రక్షణలో ఉండాల్సిన జోన్‌లోనే ఇలాంటి విస్ఫోటనం ఎలా జరిగింది? ఎక్కడ పొరబాటు జరిగింది? ఎవరు జాగ్రత్తలు విస్మరించారు? ఇవి నేటి భారతదేశం అడగాల్సిన ప్రశ్నలు.

ఈ బ్లాస్ట్ తర్వాత కేంద్ర ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించక తప్పలేదు. కానీ ఇటువంటి భద్రతా హెచ్చరికలు పేలుడు తర్వాత ప్రకటించడం ప్రజలను ఆశ్వాసపరచడం కన్నా, ప్రభుత్వ వైఫల్యాలను మరింత బట్టబయలు చేస్తోంది. దేశ భద్రతను కాపాడాల్సిన ఇంటెలిజెన్స్ శాఖ కళ్ల ముందే రాజధానిలో బాంబులు పేలితే, ప్రజలు ఏ సంస్థను నమ్మాలి? ప్రతి దాడి తర్వాత అదే మాటలు.. “దర్యాప్తు చేస్తాం”, “దోషులను శిక్షిస్తాం”. కానీ ఫలితం? నిశ్శబ్దమే!

ఈ ఘటనలో ఎన్‌ఐఏ రంగంలోకి దిగడం తప్పనిసరి అయ్యింది. కానీ ఎన్‌ఐఏ, ఐబీ, స్థానిక పోలీసు వ్యవస్థ ఇవన్నీ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉగ్రవాదం నేడు సోషల్ మీడియా ద్వారా వ్యూహాలు రూపొందించే స్థాయిలో అడుగులు మార్చుకుంటోంది. కానీ మన భద్రతా వ్యవస్థలు ఇప్పటికీ పాత పద్ధతుల్లోనే కొనసాగుతున్నాయనిపిస్తోంది. రాజధానిలో కార్ బ్లాస్ట్ జరిగేంతవరకూ ఇంటెలిజెన్స్‌కు కణమాత్రం సమాచారం రాకపోవడం అసహజం కాదు. ఆందోళన కలిగించే విషయం.

ఫరీదాబాద్‌లో జరిగిన ఆపరేషన్‌లో 2,900 కిలోల పేలుడు పదార్థాలు, ఏకే–47లు, పిస్టళ్లు స్వాధీనం కావడం ఉగ్రవాద శక్తులు దేశ మణికట్టు మీదే కుట్రలు పన్నుతున్నాయన్నది మరోసారి నిరూపిస్తోంది. ఆ ముఠా పట్టుబడకపోయి ఉంటే పరిస్థితి ఎలాంటి భయానక రూపం దాల్చేదో ఆలోచించడమే భయంకరం. ఇదంతా జరుగుతున్నా “దేశం సురక్షితం” అని చెప్పడం ప్రజల్ని మోసం చేయడమే అవుతుంది.


అత్యంత విచారకరమైన విషయం ఎన్నికల ముందు ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం ఇప్పుడు పద్దతి మాదిరిగా మారిపోయింది. బీహార్ ఎన్నికల రెండో దశకు కేవలం ఒకరోజు ముందు ఈ పేలుడు జరగడం, రాజకీయ అంతర్గత కుట్రలకా? దేశాన్ని అస్థిరపరిచే బాహ్య శక్తులకా? లేక రెండింటి మేళవింపుకా? అనే అనుమానాలను మరింత వేగంగా పెంచుతోంది. ఏ కోణం అయినా ఇది ప్రజాస్వామ్యానికి ముప్పు.


ఢిల్లీ ఎర్రకోట అంటే దేశ గౌరవం. పార్లమెంట్, ముఖ్య భద్రతా ప్రాంతాలే లక్ష్యాలైపోతున్నాయంటే ఇక దేశంలోని మిగిలిన ప్రాంతాల పరిస్థితి ఏంటి? ఉగ్రవాదం మతం, జాతి, పార్టీ తేడాలు చూడదు. కానీ దానిని అరికట్టాల్సినపుడు మాత్రం మన రాజకీయ నాయకులు బొమ్మలాటలతో ఒకరిపై ఒకరు తప్పులు మోపే దుర్గుణం ఆపాలి. దాడి జరిగినప్పుడు మాత్రమే కఠిన మాటలు చెప్పడం కాదు, ముందే చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలు కాపాడడమే నిజమైన నేతృత్వం.

ఉగ్ర ముప్పును అడ్డుకోవాలంటే మాటలకాదు, అమలులో బలమైన చర్యలు అవసరం. ఇంటెలిజెన్స్ వ్యవస్థను సమూలంగా బలోపేతం చేయాలి. ఉగ్రవాదంపై రాజకీయ బిజినెస్ ఆపాలి. భద్రతను ఓటు బ్యాంకుల రాజకీయాలకు బలికొద్దు. దేశ సరిహద్దులు మాత్రమే కాదు. రాజధాని గుండెల్లోనూ భద్రతా చట్రం రంధ్రాలతో నిండిపోయింది. ఈ దాడి.. ఆ రంధ్రాలు బయటపెట్టింది. ఈ బ్లాస్ట్ మనకు గుర్తు చేసిన కఠిన సత్యం ఒక్కటే ఉగ్రవాదం ఇంకా ఉంది. అది మారిపోయింది. రూపం మార్చుకుంది. టెక్నాలజీతో మరింత అడుగులు ముందేసింది. ప్రశ్న ఏంటంటే: మన భద్రతా వ్యవస్థలు ఆ మార్పుకు సిద్ధమా? లేక ఉగ్రవాదం మళ్లీ ప్రాణాలు కొల్లగొట్టిన తర్వాతే మేల్కొనే ‘సంస్కృతి’ని కొనసాగిస్తామా?

ఈ ఘటనను ఒక “ఘటన”గా కాకుండా.. చివరి హెచ్చరికగా తీసుకోవాలి. రాజధాని రక్తమోడితే దేశం మౌనంగా ఉండదు. భద్రత అంటే ప్రచార నినాదాలు కాదు, ప్రభుత్వాల తొలి బాధ్యత. ఆ బాధ్యతను నెరవేర్చే ధైర్యం ఇప్పుడు చూపాల్సిన సమయం ఇది.

# ఏసీబీ వలలో డిప్యూటీ తహసీల్దార్ సునీల్ రాజు





మన గళండోన్ తాసిల్దార్ కార్యాలయంలో ఈరోజు మంగళవారండిప్యూటీ తహసీల్దార్ సునీల్ రాజు లంచం తీసుకుంటూ ఏసీబీ చేతిలో పట్టుబడడం జరిగింది.గుంటుపల్లి గ్రామానికి చెందిన ఫిర్యాదుదారుడు దామ వేణుగోపాల్ నుండి వచ్చిన ఫిర్యాదు మేరకు, ధోన్ తహసీల్దార్ కార్యాలయంలో పని చేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ సునీల్ రాజు , జగదుర్తి గ్రామంలోని %ూఎ అశీం. 20–1, 20–దీ2 ఖఅఎ 27–దీ%2 సర్వే నంబర్‌కు చెందిన “డాటెడ్ ల్యాండ్” ను “పట్టా భూమి”గా మార్చడానికి రూ. 35,000/- లంచం డిమాండ్ చేసి నాడని, ఏసీబీ అధికారులు ముందస్తు సమాచారం మేరకు ధోన్ తహసీల్దార్ కార్యాలయంపై దాడి నిర్వహించి, డిప్యూటీ తహసీల్దార్ సునీల్ రాజు లంచం స్వీకరిస్తున్న సమయంలో రెడ్ హ్యాండెడ్‌గా అధికారులు పట్టుకున్నారు. లంచం మొత్తం రూ.35,000/– రూపాయలతో సహా సాక్ష్యాలతో స్వాధీనం చేసుకున్నారు.ఈ దాడిలో ఏసీబీ డీఎస్పీ సోమన్న మరియు సీఐ కృష్ణయ్య , శ్రీనివాసులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. కేసు నమోదు చేసి, తదుపరి విచారణ ఏసీబీ అధికారులు కొనసాగిస్తున్నారు.

# పసుపు సైనికులతో ప్రమాణ స్వీకార మహోత్సవం





మన గళండోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ రోజు డోన్ నియోజకవర్గ మండల, పట్టణ, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జీల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా, జవజవలాడే ఉత్సాహంతో జరిగింది.ముందుగా తెలుగు దేశం జెండాను ఎగరవేసి, నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల అర్పించి, నిన్న ఢిల్లీలో జరిగిన బాంబు పేలుళ్లలో మరణించిన వారికి నివాళులు సమర్పిస్తూ సభను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డిహాజరై, నూతన ఇంచార్జీలతో ప్రమాణ స్వీకారం చేయించి, వారికి పార్టీ పట్ల విశ్వాసం, ప్రజల పట్ల నిబద్ధత, సేవా భావం కలిగిన నిజమైన కార్యకర్తలుగా మారాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రజల మనసుల్లో నిలిచిన పార్టీ. మనందరం ఒకే కుటుంబం,పార్టీని స్థాపించిన మహానేత నందమూరి తారకరామారావు గారి స్ఫూర్తి ప్రతి కార్యకర్తలో ప్రజాసేవ పట్ల అంకితభావాన్ని రగిలిస్తోంది. ఆయన చూపిన ప్రజాహిత దిశ, విలువలు మన పార్టీ ఆత్మగా నిలిచాయి.అదే విధంగా, మన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు గారు చూపిన దూరదృష్టి, క్రమశిక్షణ, ప్రజల పట్ల నిస్వార్థ నిబద్ధత ప్రతి తెలుగుదేశం కార్యకర్తకు స్ఫూర్తిదాయక మార్గదర్శకాలు.ఈ విలువలే మన పార్టీ బలం. ప్రతి బూత్ స్థాయిలో మన పసుపు జెండా ఎగురవేయడం మన కర్తవ్యం.ఇంచార్జీలుగా నియమితులైన మీ అందరికి ఇది కేవలం బాధ్యత మాత్రమే కాదు ఇది ఒక గౌరవం, నిబద్ధత, ప్రజా వ్రతం.మీరు ఇప్పుడు తెలుగుదేశం పార్టీ బలం, ప్రజల విశ్వాసం, నాయకుల ఆశలు మోసుకెళ్తున్న సైనికులు. ప్రజలతో మీరు నిర్మించే బంధమే పార్టీ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. అందువల్ల ప్రజల మధ్య ఎల్లప్పుడూ ఉండి, వారి సమస్యలు వినండి, వారి ఆశలు అర్థం చేసుకోండి, వాటి పరిష్కారం కోసం కృషి చేయండి. ప్రతి బూత్ ఒక కోటలా, ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా, ప్రతి గ్రామం ఒక టీడీపీ బలంగా మారాలి.బూత్ స్థాయిలో క్రమపద్ధతిగా పని చేస్తే తెలుగుదేశం విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరు. సేవ, సమర్పణ, సత్యం, శ్రమ ఇవే మన పార్టీ విజయ రహస్యం.ఈ సందర్భంగా కార్యకర్తలు నినాదాలతో పార్టీ కార్యాలయాన్ని మార్మోగించారు.“పార్టీ కోసం ు ప్రజల కోసం!”,జై కోట్ల,జై తెలుగు దేశం!” అంటూ గళమెత్తారు. డోన్ నియోజకవర్గ అభివృద్ధి మన కల, మన కర్తవ్యం. ఆ కలను సాకారం చేసేందుకు ప్రతి కార్యకర్త ఒకటిగా, ఒక లక్ష్యంతో ముందుకు రావాలి. గ్రామం నుంచి పట్టణం వరకు, బూత్ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయివరకు మనం ఐక్యంగా పనిచేస్తే, మన నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది.ప్రజల ఆశీర్వాదాలతో, కార్యకర్తల సమష్టి కృషితో, నాయకుల దిశానిర్దేశంతో ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడం ఖాయం. ఈ మహోత్సవం కేవలం ప్రమాణ స్వీకారం కాదు ఇది ఒక కొత్త ప్రేరణ, కొత్త ఆరంభం, ప్రజాసేవకు కొత్త ప్రమాణం. డోన్ నియోజకవర్గం టీడీపీ జెండా కింద ఐక్యంగా నిలబడి, అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ప్రతి కార్యకర్త సంకల్పం వ్యక్తం చేస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఐకమత్యంగా మెలగాలి



మనగళం, ఓర్వకల్లు : ఓర్వకల్లు మండల పరిధిలోని నన్నూరు గ్రామంలోని గంగాభవానీ దేవాలయంలో మంగళవారం కార్తీక వనభోజనాలు భక్తిశ్రద్ధల మధ్య సాగాయి. కార్యక్రమానికి నన్నూరు దేవాలయ కమిటీ సభ్యులు కర్నూల్ సిటీ బెస్త తెలుగు గంగపుత్ర సంక్షేమ సంఘం సభ్యులను ఆహ్వానించారు. ముందుగా గంగాభవానీ అమ్మవారికి సభ్యులతో కలిసి పూజారి నాగ శేషన్న ప్రత్యేక పూజలు చేశారు. సంఘం తరపున అమ్మవారికి పట్టుచీర, జాకెట్టు, పసుపు, కుంకుమ సమర్పించారు. వనభోజనాలు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పూజారి నాగ శేషన్న సంఘం సభ్యులను సత్కరించారు. అదేవిధంగా సంఘం సభ్యులు పూజారి నాగ శేషన్న సన్మానించి షీల్డ్, మెమెంటో అందజేశారు. తదనంతరం సంఘ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి జ్ఞాపకార్థంగా గ్రూప్ ఫొటో దిగారు. గంగపుత్రులు ఐకత్యంగా మెలగాలని ఈ సందర్భంగా సంఘం సభ్యులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బెస్త, తెలుగు, గంగపుత్ర సంక్షేమ సంఘం గౌరవ సలహాదారుడు బెస్త ఈరన్న, అధ్యక్షులు డాక్టర్ కదిరి రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బెస్త జలగరి వెంకటేశ్వర్లు, నగర ప్రధాన కార్యదర్శి టీ నాగ రమణ, జాయింట్ సెక్రెటరీ ఎల్ల కృష్ణ, సురేష్, కోశాధికారి టి వెంకటేష్ బాబు, యువత విభాగం గౌరవ అధ్యక్షులు టీ చిన్నబాబు, సిటీ యూత్ ప్రెసిడెంట్ టి గోపీనాథ్, ఈసీ మెంబర్ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైలంలో 4 స్టార్ హెూటల్ భవన నిర్మాణానికి భూమి పూజ

– 83 కోట్ల వ్యయంతో 126 రూములు కలిగిన ఆధునిక 4 స్టార్ హెూటల్ నిర్మాణం






మనగళం శ్రీశైలం : శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో రూ. 83 కోట్ల వ్యయంతో 126 రూములు కలిగిన ఆధునిక 4 స్టార్ హెూటల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా కనిగిరిలోని పెదఈర్లపాడు నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా 4 స్టార్ హెూటల్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డితో పాటు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, దేవస్థానం చైర్మన్ పి. రమేష్ నాయుడు, ఈవో ఎం. శ్రీనివాసరావు, శ్రీ వెంకటేశ్వర గ్రూప్స్ వ్యవస్థాపకులు రామస్వామి వెంకటరమణ, ఆత్మకూరు ఆర్డీవో నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచీ శ్రీశైలంలో భక్తుల అవసరాలకు అనుగుణంగా స్టార్ హెూటల్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామన్నారు. ఇందులో భాగంగానే రూ. 83 కోట్ల వ్యయంతో 126 రూములు కలిగిన ఆధునిక 4 స్టార్ హెూటల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. నంద్యాల జిల్లా శ్రీశైలంలో శ్రీ వెంకటేశ్వర గ్రూప్స్ ఆధ్వర్యంలో నిర్మించబోయే 4 స్టార్ హెూటల్ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగిందన్నారు. దాదాపు 1.5 ఎకరాల స్థలాన్ని 33 సంవత్సరాల లీజుకు శ్రీ వెంకటేశ్వర గ్రూప్‌కు కేటాయిస్తున్నామన్నారు. హెూటల్ నిర్మాణానికి ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం లీజుకు స్థలం కేటాయించి అభివృద్ధిలో భాగస్వాములుగా చేయాలని నిర్ణయించిందన్నారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో ప్రసిద్ధి గాంచిన శ్రీ వెంకటేశ్వర గ్రూప్ శ్రీశైలంలో హెూటల్ నిర్మాణానికి ముందుకు రావడం అభినందనీయమని మంత్రి అన్నారు. 18 నెలల కాల పరిమితిలో ఈ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలని సూచించారు. ఈ హెూటల్ నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం కేవలం వ్యాపార దృక్పథంలో చూడడం లేదని స్థానిక యువతకు ఉపాధి, పర్యాటక రంగానికి ఉత్సాహం, శ్రీశైలం అభివృద్ధికి బలమైన పునాది ఏర్పడుతుందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ శ్రీశైలం కేవలం ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం మాత్రమే కాదు, పర్యాటక అభివృద్ధికి కేంద్రబిందువుగా మారే సామర్థ్యం కలిగిన ప్రాంతమన్నారు. 4 స్టార్ హెూటల్ భవన నిర్మాణం పూర్తయితే భక్తులు పర్యాటకులకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 300 మందికి ప్రత్యక్షంగా, 1,200 మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనుందన్నారు. అనంతరం మంత్రి , జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే ఇతర ప్రజాప్రతినిధులు నిర్మాణ స్థలాన్ని పరిశీలించి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# నందీశ్వరస్వామికి విశేషపూజ





మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (11.11.2025) ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహా గణపతి పూజను జరిపించబడుతుంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వర స్వామి వారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

# శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (11.11.2025) ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయు రారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతు లతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్య స్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

# పర్యాటకరంగ అభివృద్ధికి స్థలాల పరిశీలన






మనగళం శ్రీశైలం : సున్నిపెంట ప్రాంతంలో పర్యాటక రంగ అభివృద్ధికు అనువైన ప్రాంతాలను గుర్తిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. మంగళవారం నంద్యాల జిల్లా శ్రీశైలం మండలంలోని సున్నిపెంట ప్రాంతంలో పర్యాటక రంగ అభివృద్ధికి అనువైన ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సున్నిపెంట ప్రాంతంలో పర్యాటక రంగ అభివృద్ధికి అనువైన ప్రదేశాలను గుర్తించే క్రమంలో భాగంగా సుమారు 49 ఎకరాల స్థలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. సున్నిపెంట శ్రీశైలం సమీప ప్రాంతం కావడంతో, ఇక్కడ పర్యాటక రంగ అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రాంతాన్ని ఆధునిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పరిశీలించిన 49 ఎకరాల స్థలంలో హెూటళ్లు, రిసార్టులు, పార్కులు, పర్యాటక సదుపాయాలు, సాంస్కృతిక కేంద్రాలు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేసే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రాంతంలో పర్యాటక వసతులు విస్తరించడం ద్వారా భక్తులు, పర్యాటకులకు మరింత సౌకర్యాలు లభించడంతోపాటు స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయన్నారు. పర్యాటక అభివృద్ధి కేవలం ఆర్థిక పరంగా కాకుండా, సామాజిక, సాంస్కృతిక ప్రగతికి కూడా దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఆత్మకూరు ఆర్‌డీఓ నాగజ్యోతి, టూరిజం శాఖ అధికారులు, తహసీల్దార్, తదితర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (11.11.2025) సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీర భద్ర స్వామి వారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి. బయలువీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలు వీర భద్ర స్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం,బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

బుధవారం
12 - 11 - 2025
మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# ‘పొలిమేర’ మేకర్స్‌తో అల్లరి నరేష్ కొత్త మూవీ..

హైదరాబాద్,నవంబర్11 , మనగళం : టాలీవుడ్ నటుడు అల్లరి నరేశ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా థ్రిల్లర్ ’12%ూ% రైల్వే కాలనీ’. ఈ సినిమాకు నాని కాసరగడ్డ దర్శకత్వం వహిస్తుండగా.. ‘శ్రీనివాస సిల్వర్ స్క్రీన్’ బ్యానర్‌పై శ్రీనివాస్ చిట్టూరి నిర్మిస్తున్నాడు. డాక్టర్ కామాక్షి భాస్కర్ల హీరోయిన్‌గా నటిస్తుంది. ‘పొలిమేర’ మరియు ‘పొలిమేర 2’ వంటి విజయవంతమైన చిత్రాల దర్శకుడు డాక్టర్ అనిల్‌విశ్వనాథ్ ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలను అందిస్తూ షో రన్నర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. సాయికుమార్, వైవా హర్ష, గెటప్ శ్రీను, సద్దాం, గగన్ విహారి, అనిష్ కురువిల్లా, మధుమణి తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తుండగా భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు.




# కోలీవుడ్‌ని ఫాలో అవుతోన్న జక్కన్న...

హైదరాబాద్, నవంబర్11 మనగళం : టాలీవుడ్ లో విజువల్ స్పెక్టాకిల్‌కు పునాది వేసిన దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి ప్రస్తుతం సూపర్ స్టార్ మహేష్ బాబుతో కలిసి ఓ పాన్ వరల్డ్ మూవీ తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు భారతీయ సినీ ప్రపంచంలోనే అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్‌గా ఈ చిత్రం నిలిచింది. బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ వంటి సినిమాలతో భారత సినిమాను గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లిన రాజమౌళి, ఈసారి తన స్కేల్‌ను మరింత పెంచుతున్నారని సమాచారం.ఈ సినిమా మహేష్ కెరీర్‌లో 29వ చిత్రం. అడ్వెంచర్ యాక్షన్ జానర్‌లో, ఇండియానా జోన్స్ తరహాలో ప్రపంచం నలుమూలలా జరిగే యాక్షన్ సీక్వెన్స్‌తో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ ఇది. కథ, సన్నివేశాలు, పాత్రల బిల్డ్ అప్ అన్నీ రాజమౌళి మార్క్‌లోనే ఉండబోతున్నాయని తెలుస్తోంది. మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ మూవీలో ‘కుంభ’ అనే పవర్‌ఫుల్ రోల్‌లో నటిస్తుండగా.. ఇటీవల విడుదల చేసిన ఆయన ఫస్ట్‌లుక్ సెన్సేషన్‌గా మారింది. ఈ చిత్ర నిర్మాణ విలువలు, లొకేషన్లు, %ఎఖీశ% వర్క్ అన్నీ హాలీవుడ్ స్టాండర్డ్స్‌కి దగ్గరగా ఉంటాయని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి.ఇక ఈ సినిమాకు సంబంధించిన భారీ గ్లోబల్ ట్రాటర్ ఈవెంట్ నవంబర్ 15న జరగబోతున్నట్లు ఇప్పటికే అఫీషియల్‌గా ప్రకటించారు. అయితే ఈ ఈవెంట్‌కు సంబంధించి ఒక ఆసక్తికర విషయం వినిపిస్తోంది. ఈ కార్యక్రమానికి కెమెరాలు అనుమతించరట. మీడియా లైవ్ టెలికాస్ట్ లేకుండా ఈవెంట్ జరగొచ్చని, అక్కడ జరిగిన ప్రతి అంశం ప్రత్యేక బృందం ద్వారా రికార్డ్ చేసి, ఎడిట్ చేసి ఆ తర్వాత పబ్లిక్‌కు రిలీజ్ చేసే అవకాశం ఉందని సమాచారం. ఈ పద్ధతిని తమిళ ఇండస్ట్రీ ఎప్పటి నుంచో ఫాలో అవుతోంది. అక్కడ సినిమాలకి సంబంధించి ఏదైనా పెద్ద ఈవెంట్ జరిగితే ప్రత్యేకంగా షూట్ చేసి రెండు మూడు వారాల తర్వాత దాన్ని టీవీలో గానీ, అధికారిక యూట్యూబ్ ఛానల్‌లో గానీ టెలికాస్ట్ చేస్తుంటారు. ఈలోగా ఈవెంట్‌కి సంబంధించి వీడియోలు లీక్ కాకుండా జాగ్రత్తలు తీసుకుంటారు.తాజాగా %ూవీదీ%29 గ్లోబల్ ట్రోటర్ ఈవెంట్ విషయంలోనూ రాజమౌళి ఇదే పద్ధతిని ఫాలో కానున్నారని టాక్ వినిపిస్తోంది. ఇప్పటివరకు రాజమౌళి చేసే ప్రతి సినిమా మార్కెటింగ్‌కు ఒక కొత్త ప్రమాణాన్ని సెట్ చేసింది. బాహుబలి ప్రమోషన్ స్ట్రాటజీ, ఆర్‌ఆర్‌ఆర్ గ్లోబల్ క్యాంపెయిన్.. ఇప్పుడు అదే స్టైల్లో %ూవీదీ%29 ప్రమోషన్ ఎలా ఉంటుందోనని ఇండస్ట్రీ వర్గాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. ఈ ఈవెంట్లో టైటిల్ అనౌన్స్‌మెంట్‌తో పాటు మహేశ్‌బాబు లుక్ పోస్టర్‌ని రిలీజ్ చేస్తారని తెలుస్తోంది. ఈ ఈవెంట్ హీట్‌ను మరింత పెంచుతూ మేకర్స్ ఒక స్పెషల్ సాంగ్ రిలీజ్ చేశారు. కీరవాణి సంగీత సారధ్యంలో శృతిహాసన్ స్వరంతో వచ్చిన ఈ మెలోడిక్%-%ట్రావెల్ వైబ్ ఉన్న సాంగ్ సోషల్ మీడియాలో దూసుకుపోతోంది. మహేష్ బాబు అడ్వెంచర్ జర్నీని సూచిస్తూ వచ్చిన ఈ పాటలో ధైర్యం, ప్రపంచ అన్వేషణ చేసే స్పిరిట్, హీరో విజన్‌ను సూచించేలా లిరిక్స్ వినిపిస్తున్నాయి. మొత్తమ్మీద గ్లోబల్ ట్రోటర్ ఈవెంట్ భారత సినిమా ప్రతిష్ఠ, మార్కెట్, విజువల్ కల్చర్ అన్నింటినీ మరో స్థాయికి తీసుకెళ్లేలా రాజమౌళి ప్లాన్ చేస్తున్నాడని తెలుస్తోంది




# శరీరాకృతి ఎప్పుడూ ఒకేలా ఉండదు..

హైదరాబాద్,నవంబర్11 ,మనగళం :కొందరు కథానాయిక పాత్ర కోసం, పాత్రలో పర్ఫెక్షన్ కోసం ఏదైనా చేయడానికి సాహసిస్తారు. పాత్రానుసారంగా బరువు పెరుగుతారు.. కావాలంటే జీరో సైజ్‌కు కూడా తగ్గింపోతుంటారు. కొందరు వీటికి వ్యాయమాలు, డైట్‌తో చేస్తుంటారు. మరికొందరు ఇంజెక్షన్లు లాంటివి వాడుతుంటారని వింటుంటాం. ఈ తరహా రూమర్లు చాలానే వస్తుంటాయి. తాజాగా నటి తమన్నాకు ఇలాంటి పరిస్థితే ఎదురైంది. అయితే వృత్తిరీత్యా కాకుండా వ్యక్తిగత ఆలోచనతో ఆమె బరువు తగ్గేందుకు ఒజెంపిక్ లాంటి ఇంజెక్షన్లు వాడుతున్నారంటూ నెట్టింట వార్తలు వైరల్ అయ్యాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో దీని ప్రస్తావన రాగా, తమన్నా స్పందించారు.నేను 15 ఏళ్ల వయసులో సినిమాల్లోకి వచ్చాను. అప్పటి నుంచి నిరంతరంగా సినిమాలు చేస్తూనే ఉన్నా. కెమెరాతో ట్రావెల్ చేస్తూనే ఉన్నా. ఇక్కడ నేను దాచడానికి ఏం లేదు. సినిమాలోకి రాకముందు, వచ్చాక కూడా స్లిమ్‌గా ఉన్నా. ఇప్పుడూ అలాగే ఉన్నాను. నాకు నేను కొత్తగా కనిపించడం లేదు. మామూలుగా మహిళల్లో ప్రతి ఐదేళ్లకు మార్పులు చోటుచేసుకుంటుంటాయి. కనుక ఎప్పుడూ ఒకే శరీరాకృతితో కనిపించలేం’ అంటూ రూమర్స్‌కు ఫుల్‌స్టాప్ పెట్టారు.తెలుగులో ‘ఓదెల2’ చిత్రం తర్వాత మరో తెలుగు సినిమాకు సైన్ చేయలేదు తమన్నా. ప్రస్తుతం ఆమె దృష్టి అంతా బాలీవుడ్‌పైనే ఉంది. అక్కడ ఓ రోమియో, రేంజర్, రోహిత్ శెట్టితో ఓ సినిమా, వివన్, రాగిని ఎంఎంఎస్3, తమిళంలో సుందర్ సి దర్శకత్వంలో విశాల్‌తో ఓ సినిమాతో బిజీగా ఉంది.





# ‘ది గర్ల్‌ఫ్రెండ్’ సక్సెస్ మీట్..






హైదరాబాద్,నవంబర్11 , మనగళం : నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో నటించిన సూపర్ హిట్ చిత్రం ది గర్ల్ ఫ్రెండ్. ఈ సినిమాకు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించగా.. దీక్షిత్ శెట్టి కథానాయకుడిగా నటించాడు. గీతా ఆర్ట్స్ ఈ చిత్రాన్ని నిర్మించింది. ఈ సినిమాకు ఇటీవలే ప్రేక్షకుల ముందుకు మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. వీకెండ్‌తో కాకుండా వీక్ డేస్‌లో కూడా ఈ చిత్రానికి హౌస్ ఫుల్ బోర్డులు కనిపించాయి. అయితే ఈ సినిమా సాధించిన విజయం పట్ల చిత్రబృందం నవంబర్ 12న సక్సెస్ మీట్ నిర్వహించబోతుంది. అయితే ఈ సక్సెస్ మీట్‌కు ముఖ్య అతిథిగా స్టార్ నటుడు విజయ్ దేవరకొండ రాబోతున్నట్లు తెలుస్తుంది. దీంతో ఈ వేడుక మరింత గ్రాండ్‌గా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఎంగేజ్‌మెంట్ రూమర్స్ తర్వాత రష్మిక %-% విజయ్ ఒకేసారి వేదిక మీద కనిపించబోతుండటంతో ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.గర్ల్ ఫ్రెండ్ సినిమా కథ విషయానికి వస్తే.. భూమా (రష్మిక మందన్న) పీజీ చేయడానికి హైదరాబాద్ లోని ఓ కాలేజ్ లో జాయిన్ అవుతుంది. అదే కాలేజ్ లో పీజీ చేయడానికి వచ్చిన విక్రమ్ (దీక్షిత్ శెట్టి) భుమాని చూసి ఇష్టపడతాడు. ఒక బలహీనమైన క్షణంలో భూమా కూడా విక్రమ్ ని ఇష్టపడుతుంది. విక్రమ్ కి జెలసీ, పోసిస్సివెన్స్ ఎక్కువ. తనది పాత కాలం మనస్తత్వం. విక్రమ్ తో రోజులు గడుపుతున్నకొద్దీ భూమాకి కొన్ని విషయాలు అర్థమౌతూవస్తుంటాయి. రిలేషన్షిప్ లో ఓ చిన్న బ్రేక్ కావాలని ఆడుతుంది. ఆ తర్వాత ఏం జరిగింది? విక్రమ్ ఎలా రియాక్ట్ అయ్యాడు ? ఈ కథలో దుర్గా (అను ఇమ్మానుయేల్) పాత్ర ఏమిటి? చివరికి భూమా ఎలాంటి నిర్ణయం తీసుకుందనేది మిగతా కథ.

# ‘ఆంధ్ర కింగ్ తాలూకా’ నుంచి టైటిల్ ప్రోమో..




హైదరాబాద్,నవంబర్11 ,మనగళం : ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా వస్తున్న తాజా చిత్రం ‘ఆంధ్ర కింగ్ తాలూకా’ . ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ప్రమోషన్స్‌లో భాగంగా మూవీ నుంచి ‘ఫస్ట్ డే ఫస్ట్ షో’ సాంగ్ ప్రోమోను చిత్ర బృందం మంగళవారం విడుదల చేసింది. దీనికి సంబంధించిన పూర్తి పాట ఈ బుధవారం విడుదల కాబోతుంది. రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో ఉపేంద్ర కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. పి. మహేశ్‌బాబు (‘మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి’ ఫేమ్) దర్శకత్వం వహిస్తున్నాడు.

# తల్లి కాబోతున్న టెన్నిస్ స్టార్..




ముంబై, నవంబర్1 ,మనగళం : మహిళల టెన్నిస్‌లో ఒకప్పటి సంచలనం ఓన్స్ జుబెర్ అభిమానులకు తీపికబురు చెప్పింది. మాజీ వరల్డ్ నంబర్ 2 అయిన జుబెర్ తాను తల్లి కాబోతున్నానని వెల్లడించింది. ఈ విషయాన్ని నవంబర్ 10(సోమవారం)న ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా ఫ్యాన్స్‌తో పంచుకుంది జుబెర్. మొదటిసారి తల్లి అవుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని చెబుతున్న టెన్నిస్ స్టార్.. ప్రెగ్నెన్సీ కారణంగా కొన్నాళ్లు ఆటకు దూరం అవుతున్నట్టు పేర్కొంది.'కొత్త ఉత్సాహం కోసం టెన్నిస్ నుంచి చిన్న బ్రేక్ తీసుకుంటున్నా. మేము త్వరలోనే క్యూట్ బేబీని ఆహ్వానించబోతున్నాం. అందుకే కొన్నిరోజులు ఆటకు దూరమవుతున్నాను. ఏప్రిల్‌లో మేము ముగ్గురం కాబోతున్నాం.' అని ఇన్‌స్టాగ్రామ్ వేదికగా జుబెర్ రాసుకొచ్చింది. ఆమె పోస్ట్ చూసిన టెన్నిస్ స్టార్లు కాబోయే పేరెంట్స్‌కు అభినందనలు తెలుపుతున్నారు.ఇన్‌స్టా పోస్ట్‌లో ఓన్స్, ఆమె భర్త కరీమ్ కమౌన్‌లు చిన్న రాకెట్, చిన్న డ్రెస్‌ను చూపిస్తూ మేము తల్లిదండ్రులం కాబోతున్నాం అని వెల్లడించారు. దాంతో, మరియా సక్కారి, డరియా కసత్కిన, బెలిండా బెన్సికా, బర్బొరా క్రెజికోవా, నవొమి ఒసాకా, కరోలిన్ వోజ్నియాకి, తదితరులు జుబెర్ దంపతులుకు శుభాకాంక్షలు చెప్పారు. ట్యునీషియాకు చెందిన జుబెర్ 2015లో ఫెన్సర్ అయిన కరీమ్ కమౌన్‌ను పెళ్లి చేసుకుంది. ఆ తర్వాత అతడు ఆమెకు ఫిట్‌నెస్ కోచ్‌గా మెలకువలు నేర్పాడు.

తొలి ఆఫ్రికా ప్లేయర్‌గా

మూడేళ్ల క్రితం డబ్ల్యూటీఏ టూర్‌లో జుబెర్ చెలరేగింది. వరుస విజయాలతో జోరు చూపించిన తను.. వరల్డ్ నంబర్ 2 ర్యాంక్ కైవసం చేసుకుంది. తద్వారా ఈ ఘనత సాధించిన మొదటి ఆఫ్రికా, అరబ్ ప్లేయర్‌గా రికార్డు సృష్టించింది జుబెర్. ఆ తర్వాత కూడా అదే విధంగా ఆడిన తను.. మూడుసార్లు గ్రాండ్‌స్లామ్ ఫైనల్స్ (వింబుల్డన్ 2022, 2023, యూఎస్ ఓపెన్ 2022) చేరింది. అదే ఉత్సాహంతో ఐదు డబ్ల్యూటీఏ సింగిల్ టైటిళ్లు గెలుపొందింది. అయితే.. కెరీర్ గొప్పగా సాగుతున్న వేళ ఈ ఏడాది ఆరంభంలో జుబెర్ మానసిక, శారీరక ఆరోగ్యంపై దృష్టి సారించేందుకు బ్రేక్ తీసుకుంది

# పూర్వీకుల ఇంటిపై కాల్పులు..




ముంబై, నవంబర్11 ,మనగళం : స్వదేశంలో శ్రీలంకతో వన్డే సిరీస్‌కు ముందే పాకిస్థాన్ యువ పేసర్ నసీం షా కు పెద్ద షాక్ తగిలింది. అతడి పూర్వీకులకు సంబంధించిన ఇంటిపై కొందరు కాల్పులకు తెగబడ్డారు. మంగళవారం ఖైబర్ పఖ్తుంక్వా లోని ఇంటిపై దుండగులు తుపాకులతో కాల్పులు జరిపారు. ఈ ఘటన తెలియగానే షాక్‌కు గురయ్యాడీ స్పీడ్‌స్టర్. అయితే.. కాల్పుల్లో ఎవరూ గాయపడకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అతడు జట్టుతోనే ఉండాలని నిర్ణయించుకున్నాడు.దిర్ జిల్లాలోని ఖైబర్ పఖ్తుంక్వాలోని పూర్వీకుల ఇంటిపై కొందరు కాల్పులు జరిపారు. రావల్పిండిలో పాక్, శ్రీలంక మధ్య తొలి వన్డే సన్నద్ధతలో ఉన్న పేసర్ నసీం షా ఈ విషయం తెలిసి అందోళనకు గురయ్యాడు. వెంటనే సన్నిహితులకు ఫోన్ చేసి ఏం జరిగింది? తాజా పరిస్థితి ఏంటీ? అని అతడు వాకబు చేశాడు. అంతా ఓకే. ఎవరికీ గాయాలు కాలేదు అని చెప్పడంతో అతడు మ్యాచ్‌పై దృష్టిసారించాడు.నసీం కుటుంబం ఒకప్పుడు ఖైబర్ పఖ్తుంక్వాలో ఉండేది. కానీ, అతడి క్రికెట్ కోచింగ్, మ్యాచ్‌ల కోసం ఇస్లామాబాద్‌లో స్థిరపడింది. దాంతో.. తమ సన్నిహితులకు ఏమైనా జరిగి ఉంటుందేమోనని పేసర్ కంగారుపడ్డాయి. పాక్ జట్టులోని కొందరు ఆటగాళ్లు ఖైబర్ ప్రాంతానికి చెందినవారు. అయితే.. నసీం పూర్వీకుల ఇంటిపై కాల్పులకు కారణం ఏంటి? అనేది తెలియాల్సి ఉంది. అక్కడ నివసించే కొన్ని తెగల మధ్య విభేదాలు ఉన్నాయని సమాచారం

# సుమిత్ నగాల్ వీసా దరఖాస్తును తిరస్కరించిన చైనా



ముంబై, నవంబర్11: మనగళం : భారత అగ్రశ్రేణి టెన్నిస్ ప్లేయర్ సుమిత్ నగాల్‌కు చుక్కెదురైంది. అతడు ఆస్ట్రేలియన్ ఓపెన్-2026 అర్హత పోటీలుగా భావించే ఈవెంట్లో పోటీ పడేందుకు చైనాకు వెళ్లాల్సి ఉండటంతో.. వీసాకు దరఖాస్తు చేసుకోగా అది తిరస్కరణకు గురైంది. ఇందుకు డ్రాగన్ దేశం ఏ కారణాన్నీ వెల్లడించలేదు. ఈ క్రమంలో సోషల్ మీడియా వేదికగా భారత ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. సాధారణ ప్రజలు సైతం వీసాలు పొందుతుండగా.. అథ్లెట్లకు మద్దతు లేకపోవడాన్ని ప్రశ్నిస్తూ పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.28 ఏళ్ల సుమిత్.. చైనా ఆతిథ్యమివ్వబోతున్న ఆస్ట్రేలియన్ ఓపెన్ ఆసియా-పసిఫిక్ వైల్డ్‌కార్డ్ ప్లేఆఫ్‌లో పోటీ పడేందుకు సన్నద్ధమవుతున్నాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్-2026కు అర్హతగా భావించే ఈ పోటీలు నవంబర్ 24 నుంచి 29 మధ్య చైనాలోని చెంగ్‌డూలో జరగనున్నాయి. ఇందులో చైనా, జపాన్, భారత్ సహా ఆసియా దేశాలకు చెందిన అగ్రశ్రేణి ఆటగాళ్లు మెయిన్ డ్రా వైల్డ్‌కార్డ్ కోసం పోటీపడతారు. సుమిత్ ఇందులో క్వాలిఫైయర్‌గా కాకుండా మెయిన్ డ్రాలో స్థానం సంపాదించుకున్నాడు.అకారణంగా తిరస్కరణకు గురైన తన వీసా సమస్యను నగాల్ %శ% సోషల్ మీడియా వేదికగా షేర్ చేశాడు. ఈ విషయమై చైనా రాయబారి, సంబంధిత కార్యాలయం నుంచి తక్షణ సాయం కోరుతూ.. భారతదేశంలోని చైనా రాయబారి షు ఫీహాంగ్, చైనా రాయబార కార్యాలయ ప్రతినిధి యు జింగ్‌లకు ట్యాగ్ చేశాడు.

**సోషల్ మీడియాలో వ్యతిరేకత..**

సుమిత్ నగాల్ విషయంపై సోషల్ మీడియా వినియోగదారులు భిన్న రకాలుగా స్పందిస్తున్నారు. భారత ప్రభుత్వం ఎందుకు జోక్యం చేస్కోలేదని ఒకరు ప్రశ్నించగా.. సాధారణ వ్యక్తులు సులభంగా చైనాకు వెళ్తున్న తరుణంలో ఓ ప్రముఖ అంతర్జాతీయ టెన్నిస్ ఆటగాడి వీసా తిరస్కరణకు గురికావడం వింతగా ఉందని మరొకరు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని కేంద్ర విదేశాంగ శాఖకు ట్యాగ్ చేస్తూ.. నగాల్ సమస్యను వెంటనే పరిష్కరించాలని వ్యాఖ్యానించారు. భారత్‌లోని అగ్రశ్రేణి టెన్నిస్ ఆటగాళ్ల టోర్నమెంట్లకు వీసా పొందేందుకు ఇబ్బంది పడుతున్న పరిస్థితి తలెత్తడం శోచనీయం అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు2024లో జరిగిన ఆస్ట్రేలియన్ ఓపెన్లో సుమిత్.. తనకంటే మెరుగైన ర్యాంక్సింగ్స్ కలిగిన అలెగ్జాండర్ బుబ్లిక్‌ను ఓడించాడు. దీంతో అతడు మాస్టర్స్-1000 క్లే ఈవెంట్ మ్యాచ్ గెలిచిన తొలి భారతీయుడిగా గుర్తింపు పొందాడు. నగాల్.. ప్రస్తుతం ఏటీపీ ర్యాంకింగ్స్‌లో 275వ స్థానంలో ఉన్నాడు. జులై 2024లో కెరీర్‌లోనే అత్యుత్తమంగా 68 పాయింట్లు సాధించాడు. అతడు ఇటీవల అంతగా ఫామ్‌లో లేనప్పటికీ.. భారత అగ్రశ్రేణి పురుషుల సింగిల్స్‌ఆటగాడిగా కొనసాగుతున్నాడు

# బుమ్రాకు రెస్ట్, నితీష్ రెడ్డికి నో ఛాన్స్..?



ముంబై, నవంబర్11 మనగళం : భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ నవంబర్ 14న ప్రారంభం కానుంది. అయితే, ఈ సిరీస్‌కు ముందు, భారత జట్టు ప్లేయింగ్ ఎలెవన్ ఎంపిక విషయంలో క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది. కోల్‌కతాలో జరిగిన మొదటి టెస్ట్‌కు కేవలం నాలుగు రోజుల ముందు, రిషబ్ పంత్ పునరాగమనం, ధ్రువ్ జురెల్ అద్భుతమైన ప్రదర్శన జట్టు కలయిక విషయంలో కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, కోచ్ గౌతమ్ గంభీర్‌లను సందిగ్ధంలో పడేశాయి.రిషబ్ పంత్ తిరిగి రావడం ఇప్పటికే ముందే నిర్ణయించిన విషయం. వైస్ కెప్టెన్‌గా, ప్లేయింగ్ ఎలెవెన్‌లో అతని స్థానం ఖచ్చితంగా ఉందని భావించారు. అయితే, సమస్య పంత్ కాదు, కానీ ధ్రువ్ జురెల్, అతను అరంగేట్రం చేసినప్పటి నుంచి దాదాపు ప్రతి సందర్భంలోనూ అద్భుతంగా ప్రదర్శన ఇచ్చాడు. అతని స్థిరమైన ప్రదర్శనలు, ఇండియా ఏ తరపున అతను చేసిన ఇటీవలి సెంచరీతో ఈ ప్లేయర్‌ను విస్మరించడం కష్టతరం చేశాయి. ఇంగ్లాండ్‌లో పంత్ గాయం తర్వాత, జురెల్ జట్టులో స్థానం సంపాదించాడు. అద్భుతంగా ప్రదర్శన ఇచ్చాడు. అందువల్ల, అతన్ని ఇప్పుడు తొలగిస్తే, అది అతనికి అన్యాయం అవుతుంది. ఎందుకంటే అతను అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు.

ఆకాష్ చోప్రా ఏం చెప్పాడంటే?

సాయి సుదర్శన్, నితీష్ కుమార్ రెడ్డి మధ్య కఠినమైన నిర్ణయం తీసుకోవడంలోనే పరిష్కారం ఉందని భారత మాజీ ఓపెనర్ ఆకాశ్ చోప్రా అభిప్రాయపడ్డారు. యువ బ్యాట్స్‌మన్‌ను త్యాగం చేయాల్సిన అవసరం ఉన్నా, జురెల్‌కు భారత జట్టులో చోటు కల్పించాలి అని చోప్రా తన యూట్యూబ్ ఛానెల్‌లో చెప్పుకొచ్చాడు."ధృవ్ జురెల్, రిషబ్ పంత్ ఇద్దరూ జట్టులో ఉన్నారు. పంత్ వైస్ కెప్టెన్, అతను ఆడాలి. కానీ జురెల్ కూడా ఆడాలని నేను అనుకుంటున్నాను. ప్లేయింగ్ ఎలెవెన్‌లో అతనికి చోటు కల్పించాలి. "సాయి సుదర్శన్ నంబర్ 3 లో ఆడాలని నేను నమ్ముతున్నాను. మీరు ఇప్పటివరకు నితీష్ కుమార్ రెడ్డికి ముఖ్యమైన బౌలింగ్ పాత్ర ఇవ్వలేదు. కాబట్టి, మీరు అతన్ని వదిలివేసి ధ్రువ్ జురెల్‌కు అవకాశం ఇవ్వవచ్చు" అని ఆయన అన్నారు. చోప్రా అభిప్రాయం ఇటీవలి గణాంకాల ఆధారంగా ఉంది. ఈ సీజన్‌లో భారత జట్టు తరపున రెడ్-బాల్ క్రికెట్‌లో ధ్రువ్ జురెల్ బ్యాటింగ్ ప్రదర్శన ఆకట్టుకుంది. అక్టోబర్‌లో వెస్టిండీస్‌పై అతను 125 పరుగులు చేశాడు. దక్షిణాఫ్రికా ఏపై అజేయంగా 132లి పరుగులు చేశాడు. అతని దేశీయ రికార్డు కూడా అద్భుతమైనది.మరోవైపు, నితీష్ కుమార్ రెడ్డి ఏ తప్పు చేయలేదు. కానీ, జట్టు యాజమాన్యం, కెప్టెన్ అతన్ని సరిగ్గా ఉపయోగించుకోలేదు. గత టెస్ట్ సిరీస్‌లో, 21 ఏళ్ల అతను రెండు మ్యాచ్‌ల్లో కేవలం నాలుగు ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశాడు. అది ప్రభావం చూపడానికి సరిపోలేదు. అతని బ్యాటింగ్ కూడా జురెల్‌ను తొలగించాల్సినంత ప్రదర్శనను అందించలేదు.

# రంజీల్లో జమ్ముకశ్మీర్ సంచలనం..



ముంబై, నవంబర్11,మనగళం : రంజీ ట్రోఫీలో మరో సంచలనం నమోదైంది. మేఘాలయ బ్యాటర్ ఆకాశ్ కుమార్ చౌదరి ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీతో రికార్డు నెలకొల్పగా.. దేశవాళీలో పెద్ద జట్టైన ఢిల్లీపై జమ్ము కశ్మీర్ జయభేరి మోగించింది. 65 ఏళ్లలో మాజీ ఛాంపియపై ఆ జట్టుకు ఇదే తొలి విజయం. కమ్రాన్ ఇక్బాల్(133 నాటౌట్), అకీబ్ నబీ(5-35), వన్షాజ్ శర్మ(6-68) బంతితో చెలరేగడంతో దశాబ్దాల కలను సాకారం చేసుకుంది. చిరస్మరణ విజయంతో జమ్ము టీమ్ ఎలైట్ గ్రూప్ డీలో రెండో స్థానానికి ఎగబాకింది.రంజీ ట్రోఫీలో ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన జమ్ము కశ్మీర్ జట్టు ఢిల్లీకి ఊహించని షాకిచ్చింది. పటిష్టమైన ఢిల్లీ బ్యాటింగ్ లైనప్‌ను రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ జమ్ము బౌలర్లు తక్కువకే కట్టడి చేశారు. అకీబ్ నబీ(5-35), వన్షాజ్ శర్మ(6-68)లు విజృంభించి విజయానికి బాటలు వేశారు. అనంతరం 179 పరుగుల ఛేదనలో జమ్ము కశ్మీర్ ఓపెనర్ ఖమ్రాన్ ఇక్బాల్ (133 నాటౌట్) శతకంతో కదం తొక్కాడు. క్రీజులో పాతుకుపోయిన కమ్రాన్‌ను ఔట్ చేసేందుకు ఢిల్లీ బౌలర్లు తీవ్రంగా ప్రయత్నించినా లాభం లేకపోయింది.

**నబీ దెబ్బకొట్టినా..**

తొలి ఇన్నింగ్స్‌లో ఢిల్లీని అకీబ్ నబీ కోలుకోలేని దెబ్బ తీశాడు. టాపార్డర్ విఫలమైనా కెప్టెన్ అయుష్ బదొని(64), ఆయుష్ డొసెజా(65), సుమిత్ మథూర్(55) అర్ధ శతకాలతో జట్టును ఆదుకున్నారు. ఆఖర్లో అకీబ్ ముష్తాక్(2-30) తిప్పేయగా ఢిల్లీ 211కే ఆలౌటయ్యింది. అనంతరం ఇన్నింగ్స్ ఆరంభించిన జమ్ము కశ్మీర్ సారథి పరాస్ డోగ్రా(106), అబ్దుల్ సమద్(85)ల మెరుపులతో మూడొందలు కొట్టింది.రెండో ఇన్నింగ్స్‌లోనైనా పెద్ద స్కోర్ చేయాలనుకున్న ఢిల్లీ బ్యాటర్లను వన్షాజ్ శర్మ(6-68) వికెట్ వేటతో హడలెత్తించాడు. ఆయుశ్ బదొని(72), ఆయుశ్ డొసెజ్(65)లు పోరాడినా.. మిడిలార్డర్, టెయిలెండర్లను వన్షాజ్ పెవిలియన్ పంపగా 277కే ఢిల్లీ ఇన్నింగ్స్ ముగిసింది. ప్రత్యర్థి నిర్దేశించిన ఛేదనలో జమ్ము ఓపెనర్ కమ్రాన్ ఇక్బాల్(133 నాటౌట్) సెంచరీతో చెలరేగాడు. ఢిల్లీ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న అతడు.. 20 ఫోర్లు, 3 సిక్సర్లతో జట్టుక చిరస్మరణీయ విజయాన్ని కట్టబెట్టాడు.

# సమయం 3 నెలలే భయ్యో..



ముంబై, నవంబర్11 మనగళం : ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న టీ20 ప్రపంచ కప్‌నకు కౌంట్ డౌన్ ప్రారంభమైంది. ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న ఈ పొట్టి ప్రపంచ కప్‌నకు భారత్, శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ అయిన టీం ఇండియా మరోసారి తన టైటిల్‌ను నిలబెట్టుకోవాలని భావిస్తోంది. దీని కోసం, రాబోయే 10 మ్యాచ్‌లకు పూర్తిగా సిద్ధమవుతోంది. అంటే, టీ20 ప్రపంచ కప్‌నకు ముందు భారత జట్టు స్వదేశంలో 10 టీ20 మ్యాచ్‌లు ఆడుతుంది. ఆ తర్వాత నేరుగా షార్ట్ వరల్డ్ కప్‌లో పాల్గొంటుంది. షార్ట్ వరల్డ్ కప్‌లో మొత్తం 20 జట్లు పోటీ పడనున్నాయి. ఇందులో భారత జట్టు లీగ్ దశలో 3 మ్యాచ్‌లు ఆడటం ఖాయం.అలాగే, భారత జట్టు తదుపరి దశకు చేరుకుంటే, మరో నాలుగు మ్యాచ్‌లు ఆడే అవకాశం ఉంది. రాబోయే టీ20 ప్రపంచ కప్ గ్రూప్ ఫార్మాట్‌లో జరగనున్నందున, మొదటి దశలో గ్రూప్ మ్యాచ్‌లు జరుగుతాయి. ఆ తర్వాత, సూపర్-10 మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ మ్యాచ్‌లన్నింటికీ ముందు, టీమిండియా దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్‌తో తలపడుతుంది. అంటే, డిసెంబర్‌లో భారత జట్టు దక్షిణాఫ్రికాతో 5 టీ20 మ్యాచ్‌లు ఆడుతుంది. ఆ తర్వాత, జనవరిలో న్యూజిలాండ్ జట్టుతో భారత్ 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తలపడనుంది.ఈ మ్యాచ్‌ల ద్వారా టీమిండియా టీ20 ప్రపంచ కప్‌కు సిద్ధమవుతుంది. ఈ సన్నాహాలతో భారత జట్టు పొట్టి ప్రపంచ కప్‌నకు సిద్ధం కావాలని యోచిస్తున్నట్లు టీమిండియా కోచ్ గౌతమ్ గంభీర్ తెలిపారు. దీని ప్రకారం, టీ20 ప్రపంచ కప్‌నకు ముందు భారత జట్టు ఆడనున్న టీ20 మ్యాచ్‌ల పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి

భారత్ – దక్షిణాఫ్రికా టీ20 సిరీస్ షెడ్యూల్:

భారత్ – దక్షిణాఫ్రికా 1వ 20: డిసెంబర్ 9 – బారాబతి స్టేడియం, కటక్

భారత్ – దక్షిణాఫ్రికా 2వ –20: డిసెంబర్ 11 – ముల్లన్పూర్, – స్టేడియం

భారత్ – దక్షిణాఫ్రికా 3వ –20: డిసెంబర్ 14 – స్టేడియం, ధర్మశాల

భారత్ – దక్షిణాఫ్రికా 4వ %ు%20: డిసెంబర్ 17 – లక్నో, ఎకానా స్టేడియం

భారత్ – దక్షిణాఫ్రికా 5వ –: డిసెంబర్ 19 – అహ్మదాబాద్, నరేంద్ర మోడీ స్టేడియం.

భారత్ – న్యూజిలాండ్ టీ20 సిరీస్ షెడ్యూల్:

ఇండియా – న్యూజిలాండ్ 1వ– 20: జనవరి 21 %–% నాగ్‌పూర్, %ఎజూ% స్టేడియం

భారత్ – న్యూజిలాండ్ రెండో టీ20: జనవరి 23 %–% షహీద్ వీర్ నారాయణ్ సింగ్ స్టేడియం, రాయ్‌పూర్

భారత్ – న్యూజిలాండ్ 3వ %ు%20: జనవరి 25 %–% గౌహతి, %ూజూ% స్టేడియం

భారత్ – న్యూజిలాండ్ నాల్గవ %ు20×%: జనవరి 28 %–% విశాఖపట్నం, డాక్టర్ వైఎస్ఆర్ స్టేడియం

భారత్ %జం% న్యూజిలాండ్ 5వ %ు20×%: జనవరి 31 %–% తిరువనంతపురం, గ్రీన్‌ఫీల్డ్ స్టేడియం.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310